




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు









సంపుటి : 1 సంచిక : 157 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : ఒంగోలు | బుధవారం 11 ఫిబ్రవరి 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :157 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : ONGOLE | WED 11 FEBRUARY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## అవిశ్వాసం తేలేదాకా కుర్చీ ఎక్కను..

### స్పీకర్ ఓం బిర్లా సంచలన నిర్ణయం!

- లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు వ్యతిరేకంగా విపక్షాల అవిశ్వాస తీర్మానం నోటీసు
- ఈ విషయం తేలేదాకా విధులకు దూరంగా ఉంటానన్న ఓం బిర్లా
- ఇది తన నైతిక బాధ్యత అని, చర్చ జరగాల్సిందేనని స్పష్టం చేసిన స్పీకర్
- మార్చి 9న అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగే అవకాశం

- మిగతా 2లో



## ఏపీకి మరో వందేభారత్...

### కేంద్రాన్ని కోరిన సీఎం చంద్రబాబు

- ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- ఏపీ రైల్వే ప్రాజెక్టులపై సమగ్ర వినతిపత్రం అందజేత
- బెంగళూరు-చెన్నై హైస్పీడ్ రైలును తిరుపతితో కలపాలని విజ్ఞప్తి
- దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ఏప్రిల్ 1 నుంచి ప్రారంభించాలని కోరిక
- విజయవాడ-బెంగళూరు మధ్య తిరుపతి మీదుగా వందేభారత్ ఏర్పాటుకు వినతి





**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో మంగళవారం సమావేశమయ్యారు. రాష్ట్రంలో రైల్వే వ్యవస్థను సమూలంగా బలోపేతం చేసే లక్ష్యంతో పలు కీలక ప్రాజెక్టులు, కొత్త సర్వీసులు, మౌలిక వసతుల కల్పనపై ఆయనతో చర్చించారు. ఈ మేరకు సమగ్రమైన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. విజయవాడ–బెంగళూరు మధ్య తిరుపతి మీదుగా వెళ్లేలా వందేభారత్ రైలును కేటాయించాలని కోరారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన హైదరాబాద్–బెంగళూరు, హైదరాబాద్–చెన్నై, చెన్నై–బెంగళూరు హైస్పీడ్ రైల్ కారిడార్లను ఏపీని తాకుతూ ప్రకటించడంపై చంద్రబాబు కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. ఇదే సమయంలో, బెంగళూరు–చెన్నై హైస్పీడ్ రైలు మార్గాన్ని ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన తిరుపతికి అనుసంధానం చేయాలని ప్రత్యేకంగా కోరారు. విశాఖ కేంద్రంగా ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలను వచ్చే ఏప్రిల్ 1వ తేదీ నుంచే ప్రారంభించేలా తక్షణమే గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

- మిగతా 2లో



## "హలో ఇండియా" అంటూ జగన్ మరో ట్వీట్

- శ్రీశైలంలో శివభక్తులపై లాఠీచార్జ్ చేశారన్న జగన్
- ఆలయాల నిర్వహణలో టీడీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శ
- తిరుపతి, సింహాచలం ఘటనలను ప్రస్తావించిన వైసీపీ అధినేత
- ప్రచారానికే తప్ప ప్రభుత్వానికి బాధ్యత లేదని ఆరోపణ
- చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నారంటూ ప్రశ్నించిన జగన్

**పెన్ పవర్ డెస్క్:** శ్రీశైలంలో శివమాల ధరించిన భక్తులపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారంటూ వైసీపీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ కూటమి ప్రభుత్వ పాలనలో ఆలయాలకు వెళ్లే భక్తులకు భద్రత కరువైందని, భక్తితో యాత్రలు చేసేవారు నేడు భయంతో ఆలయాలకు వెళ్లాల్సిన దారుణ పరిస్థితులు నెలకొన్నాయని ఆయన విమర్శించారు. ప్రభుత్వ ఘోర వైఫల్యాల వల్లే పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం అవుతున్నాయని మండిపడ్డారు. ఈ మేరకు "హలో ఇండియా" అంటూ ట్వీట్ చేశారు. "శ్రీశైలం ఆలయంలో శివమాల ధరించిన భక్తులపై పోలీసుల లాఠీఛార్జ్ ప్రభుత్వ యంత్రాంగ వైఫల్యానికి పరాకాష్ఠ. ఏటా మహాశివరాత్రికి పాదయాత్రగా వచ్చే భక్తుల సౌకర్యార్థం ఇచ్చే సమయాన్ని ఏడు రోజులకు కుదించారు. దీనివల్ల భక్తులు భారీగా తరలివస్తారని తెలిసినా, అధికారులు కనీస ఏర్పాట్లు చేయడంలో విఫలమయ్యారు. తాగునీరు, క్యూలైన్ల నిర్వహణ,

- మిగతా 2లో



### కాంగ్రెస్ నేతలపై రూ. 500 కోట్లకు

## పరువునష్టం దావా వేసిన అసోం సీఎం

- హిమంత, ఆయన కుటుంబం 12 వందల ఎకరాల భూమిని ఆక్రమించారన్న కాంగ్రెస్ నేతలు
- తన పరువుకు భంగం కలిగించే ఆరోపణలు చేశారన్న హిమంత
- జితేంద్ర సింగ్, భూపేంద్ర సింగ్ బఘేల్, గౌరవ్ గొగోయ్ లపై దావా వేశానన్న సీఎం

- మిగతా 2లో

### లిబియా తీరంలో వలసదారుల పడవ మునక..

## 53 మంది మృతి



- లిబియా తీరంలో రబ్బరు బోటు బోల్తా
- 55 మంది వలసదారులలో 53 మంది మృతి
- మృతుల్లో ఇద్దరు పసిపిల్లలు కూడా ఉన్నట్లు వెల్లడి
- ఈ ఏడాది మధ్యధరా సముద్రంలో 500 మంది మరణించినట్లు ఐఓఎం అంచనా
- లిబియాలో నెలకొన్న అరాచకమే కారణమంటున్న నిపుణులు

- మిగతా 2లో




### వరల్డ్ బ్యాంక్ ర్యాంకింగ్స్ లో

## భారత్ పైపైకి!

- గత ఐదేళ్లలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో 79 స్థానాలు మెరుగు
- పార్లమెంటులో వెల్లడించిన కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద
- 'డూయింగ్ బిజినెస్' బదులు వరల్డ్ బ్యాంక్ కొత్త 'బీ-రెడీ' అసెస్‌మెంట్
- 2026 నివేదికలో భారత్‌కు చోటు కల్పించనున్నట్టు వెల్లడి
- సంస్కరణల ద్వారా 47,000కు పైగా నిబంధనల భారం తగ్గింపు

- మిగతా 2లో

## విశాఖ వాసులకు గుడ్ న్యూస్..

## మెట్రో రైలు ప్రాజెక్టుకు పచ్చజెండా



- విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం
- సీఎం చంద్రబాబుతో భేటీలో స్పష్టం చేసిన కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్
- పెరుగుతున్న ట్రాఫిక్, భవిష్యత్ అవసరాల దృష్ట్యా ప్రభుత్వ ప్రతిపాదన

- మిగతా 2లో



## చంద్రబాబు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయారు

- తిరుమల లడ్డూపై సిట్ రిపోర్ట్ పై చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న భూమన
- స్వాములను భయపెట్టి లేఖలు రాయిస్తున్నారని మండిపాటు
- రెడ్ బుక్ పాలన పెద్ద జీయర్ స్వామి వరకు వెళ్లిందని విమర్శ

- మిగతా 2లో

### వాటర్ మార్క్ తప్పనిసరిగా

## వేయాలి...

### ఏఐ కంటెంట్‌పై కేంద్రం సంచలన ఉత్తర్వులు

- ఏఐ' కంటెంట్ దుర్వినియోగంపై సోషల్ మీడియాకు కేంద్రం కీలక ఆదేశాలు
- చట్టవిరుద్ధమైన అంశాలను నిరోధించడానికి ఆటోమేటెడ్ సాధనాలు ఉండాలన్న కేంద్రం
- ఏఐ జనరేటెడ్ కంటెంట్‌కు లేబుల్ వేయాలని ఆదేశం
- దుర్వినియోగం చేస్తే పడే పెనాల్టీలు, శిక్షల గురించి అవగాహన కల్పించాలన్న కేంద్రం

- మిగతా 2లో





## తిరుమల కల్తీ లడ్డూ కేసులో కీలక మలుపు..

## రూ. 234 కోట్ల హవాలా.. రంగంలోకి దిగిన ఈడీ

- దేశ వ్యాప్తంగా కలకలం రేపుతున్న తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం
- సిట్ నివేదికతో రంగంలోకి దిగిన ఈడీ
- మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద అధికారికంగా విచారణ ప్రారంభం

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# అజరామరం ఆ గానం

భారతావనిలో ఎందరో గాయకులు ఉద్భవించారు. ఎందరో అవార్డులు, రివార్డులు అందుకున్నారు. కాని సంగీత ప్రియుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొందిన ఘనత ఘంటసాల మాస్టారుకే దక్కుతుంది. ప్రముఖ గాయకులుగా, తెలుగు సినీ సంగీత దర్శకులుగా, జైలు కెళ్ళిన స్వాతంత్ర్య సమర యోధులుగా ఎనలేని కీర్తినార్జించిన గాన గంధర్వుడు తెలుగువాడు కావడం గర్వకారణం. 1922 డిసెంబర్ 4న గుడివాడ సమీప చౌటపల్లి గ్రామంలో ఘంటసాల సూర్యనారాయణ, రత్నమ్మలకు జన్మించిన వేంకటేశ్వరరావు నామాంకితుడైన ఘంటసాల, బాల్యం నుండే సంగీతం పట్ల మక్కువ కలిగి ఉన్నారు. కచేరీలలో తండ్రి మృదంగం సహకారం అందించడానికి వెళుతూ, కుమారుడిని భుజంపై ఎత్తుకుని పాటలు పాడుకుంటూ తీసుకెళ్ళేవారు. కచేరీలలో నాట్యం చేస్తూ, బాల భరతుడు అనిపించు కున్నారు, తాము గొప్ప సంగీత విద్వాంసుడు కావాలనే తమ 11వ ఏట మరణించిన తండ్రి ఆకాంక్షను సాకారం చేయ దృఢ సంకల్పులై, ఒకసారి ఒక సంగీత కచేరీలో పోటీపడి ఓటమి చెందగా, పట్టుదల మరింత పెరిగి, గురుకులాలలో చేరి, కట్టుబాట్లకు తట్టుకోలేక తిరిగి వచ్చేసారు. కొందరు విద్వాంసుల ఇళ్ళల్లో బట్టలుతికి, వంటచేసి, సంగీతా భ్యాసం చేసి, తర్వాత తమ దగ్గరున్న నలభై రూపాయల విలువైన బంగారు ఉంగరాన్ని కేవలం ఎనిమిది రూపాయలకే విక్ర యించి, ఆంధ్రరాష్ట్రంలోని ఏకైక సంగీత కళాశాల ఉన్న విజయ నగరానికి చేరుకున్నారు. రోజుకో ఇంటిలో భోజనం చేస్తూ, జోలెకట్టి అడుక్కుంటూ, ఎల్లమ్మ గుడిలో తల దాచుకున్న ఘంటసాలను పట్రాయని సీతారామశాస్త్రి యాదృచ్ఛికంగా చూడడం, తన ఇంట ఉచితంగా శిక్షణ నివ్వడానికి శాస్త్రి అంగీకరించడం ఘంటసాల జీవితాన్ని మలుపు తిప్పిన సంఘటన. పేదవాడైన శాస్త్రి, ఘంటసాలకు మధూకర (ఉంఛ వృత్తి) నేర్పించారు. తర్వాత కళాశాలలో చేరి, 4ఏళ్ళ కోర్సును రెండేళ్లకే పూర్తి చేశారు. కొన్నాళ్ళు విజయ నగరంలో కచేరీలు చేసి స్వగ్రామం చౌటపల్లికి చేరుకుని, ఉత్సవాలలో, వివాహ తదితర సందర్భాలలో గాన కచేరీలు చేసి, పాఠాలు నేర్పారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, రెండేళ్ళు అలీపూర్ జైల్లో కఠిన కారాగార శిక్ష అనుభవించారు. 1944 మార్చి 4న తమ మేనకోడలు సావిత్రిని పరిణయమాడారు. తమ వివాహ సందర్భంలో స్వయంగా సంగీత కచేరీ చేశారు. అత్తవారి ఊరిలో సముద్రాల రాఘవాచారిని కలవగా, ఆయన సూచనపై, రెండు మాసాలు కచేరీలు చేసి, సమకూర్చుకున్న డబ్బుతో, అప్పు చేసి మద్రాసుకు చేరుకున్నారు. రాఘవాచారి ద్వారా నాటి సినీ ప్రముఖులైన చిత్తూరు నాగయ్య, బి.ఎన్.రెడ్డిల సమక్షంలో పాటలు పాడి, ప్రశంసాపాత్రు లైనారు. పానగల్ పార్కులో నిద్రిస్తూ సముద్రాల చొరవతో మద్రాసు రేడియో కేంద్రంలో లలిత సంగీత గాయకునిగా అవకాశం పొందారు. కొన్ని గీతాలు రచించి, స్వరకల్పన చేసి, స్టేషన్ ద్వారా పాడారు. తర్వాత కాలంలో భువన విజయం పేరుతో వాటిని గ్రంథస్థం గావించారు. సినిమాలలో చిన్నచిన్న వేషాలు వేసారు. "స్వర్గసీమ" చిత్రంలో తొలిసారి నాగయ్య, బి.ఎన్.రెడ్డిలు అవకాశం ఇవ్వగా, భానుమతితో పాడిన పాటకు 118 రూపాయల పారితోషికం పొందారు. భానుమతి రామకృష్ణలు తీసిన రత్నమాల చిత్ర సహాయ సంగీత దర్శకత్వ అవకాశం పొంది, తర్వాత బాలరాజు, మనదేశం లకు సంగీత దర్శకులైనారు. 1951లో విడుదలైన "పాతాళ భైరవి" ఘన విజయం ఘంటసాలకు ఎనలేని పేరు తెచ్చి పెట్టింది. మల్లీశ్వరి తర్వాత 1953లో దేవదాసు, 55లో అనార్కలి, 57లో మాయాబజార్ లాంటి హిట్ సినిమాలు ఘంటసాలను సాటిలేని మేటి గాయకునిగా నిలబెట్టాయి. 1970 వరకూ హీరో లకు, విలన్లకు, కమేడియర్లకు పాడిన ప్రతి పాటా మాస్టరుదే కావడంతో ఆయన సినీ సంగీత సామ్రాజ్యానికి మకుటం లేని మహారాజయ్యారు. 1970లో పద్మశ్రీ పురస్కారం గ్రహించారు. 71లో ఐరోపా, అమెరికాలలో ప్రదర్శనలు నిర్వహించారు. ఆరోగ్యం క్రమేపీ క్షీణించి చివరకు 1974 ఫిబ్రవరి 11న యావదాంధ్ర సంగీత ప్రియులను శోకసంద్రంలో ముంచి, స్వర్గస్తులైనారు. కరుణశ్రీ, జాషువా, మల్లాది రామకృష్ణశాస్త్రి వంటి వారి ప్రశంసలకు పాత్రులై, వారి రచనలను వీధి పాటలుగా, నూతన ఒరవడితో శైలితో పద్యాలుగా, సామాన్య జన బాహుళ్యానికి అందుబాటులోకి తెచ్చిన ఘనత మాస్టారుడే. సాంప్రదాయ సంగీతానికి భంగం వాటిల్ల నీయకుండా, సామాన్య సంగీత ప్రియులకు సైతం హృదయ రంజకంగా పాడిన "శేషశైలావాసా", "ఏడు కొండ స్వామి", రహస్యం, లవకుశ, నర్తనశాల, ఒకటేమిటి పాడిన పాటలెన్నో పండిత పామర ప్రశంసాపాత్రాలైనాయి. జన్మతః లభ్యమైన సుమధుర గంభీర గాత్రంతో గానం చేసిన "భగవద్గీత అజరామర సుస్వరాన్ని కలిగిన ఘంటసాలను అనునిత్యం స్మరణీయునిగా చేస్తూనే ఉంది.

### కాంగ్రెస్ నేతలపై రూ. 500 కోట్లకు

## పరువునష్టం దావా వేసిన అసోం సీఎం

అసోం అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న వేళ అధికార, ప్రతిపక్ష నేతల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు తీవ్ర రూపం దాలుస్తున్నాయి. ఈ క్రమంలో అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ, ఆయన కుటుంబ సభ్యులు 1,200 ఎకరాల భూములు ఆక్రమించారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. దీంతో, కాంగ్రెస్ నేతలు జితేంద్ర సింగ్, భూపేంద్ర సింగ్ బఘేల్, గౌరవ్ గొగోయ్ లపై హిమంత రూ. 500 కోట్లకు పరువునష్టం దావా వేశారు. తన పరువుకు భంగం కలిగించేలా మాట్లాడిన కాంగ్రెస్ నేతలు జితేంద్ర సింగ్, భూపేంద్ర సింగ్ బఘేల్, గౌరవ్ గొగోయ్ లపై పరువునష్టం దావా వేశానని హిమంత తెలిపారు. మీడియా సమావేశం ఏర్పాటు చేసి తనపై దురుద్దేశపూర్వకంగా, పరువుకు భంగం కలిగించేలా తప్పుడు ఆరోపణలు చేశారని మండిపడ్డారు. వారి నుంచి రూ. 500 కోట్ల నష్ట పరిహారం కోరుతూ పరువునష్టం దావా వేశానని తెలిపారు.

# ఏపీకి మరో వందేభారత్...
# కేంద్రాన్ని కోరిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే సరకు రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు. తాడిపత్రి నుంచి ముంబై జేఎన్‌పీటీ పోర్టుకు అరటిపండ్ల ఎగుమతికి వీలుగా, 50 శాతం రాయితీపై ఖాళీ రీఫర్ కంటైనర్లను కేటాయించాలని కోరారు. అలాగే ఉత్తర-దక్షిణ భారతాలను కలిపే ఇటార్సీ-విజయవాడ ప్రత్యేక సరకు రవాణా కారిడార్‌కు, ఏపీలోని పోర్టులను అనుసంధానిస్తూ విజయవాడ మీదుగా ఖరగ్‌పూర్-చెన్నై మధ్య ఈస్ట్ కోస్ట్ ఫ్రైట్ కారిడార్ ఏర్పాటుకు సహకరించాలని ప్రతిపాదించారు. రాయలసీమ సహా గిరిజన ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీని పెంచేందుకు కొత్త రైల్వే మార్గాల ప్రతిపాదనలను ఆమోదించాలని కోరారు. హైదరాబాద్-శ్రీశైలం-మార్కాపురం మధ్య కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేయడం ద్వారా శ్రీశైలం మహాక్షేత్రానికి భక్తులు సులభంగా చేరుకునే అవకాశం కలుగుతుందని వివరించారు. విజయవాడ, విశాఖ, తిరుపతి, అమరావతిలలో గ్రీన్ ఫీల్డ్ మెగా కోచింగ్ టెర్మినళు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రయాణికుల సౌకర్యార్థం విజయవాడ-బెంగళూరు మధ్య తిరుపతి మీదుగా వందేభారత్ సర్వీసును నడపాలని చంద్రబాబు కోరారు. విశాఖ-విజయవాడ మధ్య హైస్పీడ్, విజయవాడ-కర్నూలు మధ్య సెమీ హైస్పీడ్, తిరుపతి-చిత్తూరు మధ్య హైస్పీడ్ లింక్ కారిడార్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కుప్పంలో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ ఇవ్వడంతో పాటు, అక్కడ రైలు బోగీల నిర్వహణ టెర్మినల్ ఏర్పాటు చేయాలని కూడా రైల్వే మంత్రిని కోరారు. సీఎం వినతులపై మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

**ఢిల్లీలో చంద్రబాబు ఫుల్ బిజీ!**

సీఎం చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కోరుతూ ఆయన తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, ఉక్కు శాఖా మంత్రి హెచ్‌డీ కుమారస్వామితో వేర్వేరుగా భేటీ అయ్యారు.మనోహర్ లాల్ ఖట్టర్‌తో సమావేశమైన చంద్రబాబు, రాష్ట్రంలో అమలు చేస్తున్న స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల పురోగతిని ఆయనకు వివరించారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా రాష్ట్రంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు, వ్యర్థాల నిర్వహణకు (వేస్ట్ మేనేజ్‌మెంట్) ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రాన్ని 'జీరో ల్యాండ్ ఫిల్ స్టేట్'గా మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఖట్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్) 2.0 కింద రూ. 276 కోట్ల అంచనా వ్యయంతో ఈ కార్యక్రమానికి కార్యాచరణ రూపొందించామని,

ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటాగా రూ. 105 కోట్లను వెంటనే మంజూరు చేయాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఉక్కు శాఖా మంత్రి హెచ్‌డీ కుమారస్వామితోనూ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, వైజాగ్ స్టీల్ ప్లాంట్ (ఆర్ఐఎన్ఎల్) తిరిగి లాభాల బాట పట్టడంపై కేంద్ర ప్రభుత్వానికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం అందించిన ఆర్థిక చేయూత, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మద్దతు, అలాగే స్టీల్ ప్లాంట్ కార్మికులు, ఉద్యోగుల అవిరళ కృషితోనే ఇది సాధ్యమైందని కుమారస్వామికి వివరించారు. ప్రస్తుతం వైజాగ్ స్టీల్ ప్లాంట్ లాభాలు సాధించడమే కాకుండా, పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేస్తోందని ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఆర్ఐఎన్ఎల్ విషయంలో భవిష్యత్తులో కూడా కేంద్ర ప్రభుత్వం ఇదే రకమైన తోడ్పాటును, సహకారాన్ని కొనసాగించాలని కోరారు. ఈ భేటీల ద్వారా రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు, సహకారాన్ని సాధించేందుకు చంద్రబాబు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

## లిబియా తీరంలో వలసదారుల పడవ మునక.. 53 మంది మృతి

లిబియా తీరంలో మరో ఘోర ప్రమాదం జరిగింది. వలసదారులు, శరణార్థులతో వెళుతున్న ఒక రబ్బరు బోటు మధ్యధరా సముద్రంలో మునిగిపోవడంతో 53 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితికి చెందిన అంతర్జాతీయ వలసల సంస్థ (ఐఓఎం) అధికారికంగా ధృవీకరించింది. లిబియాలోని అల్-జావియా నుంచి గురువారం రాత్రి 55 మందితో ఈ బోటు బయలుదేరింది. ప్రయాణం మొదలైన ఆరు గంటల తర్వాత, జువారా తీరానికి సమీపంలో బోటులోకి నీరు చేరి మునిగిపోయింది. ఈ దుర్ఘటనలో నైజీరియాకు చెందిన ఇద్దరు మహిళలు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. వారిలో ఒకరు తన భర్తను కోల్పోగా, మరొకరు తన ఇద్దరు పిల్లలను కోల్పోయినట్లు కన్నీటిపర్యంతమయ్యారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. ఈ ఘటన గత గురువారం జరిగినా, ఐఓఎం సోమవారం దీన్ని వెలుగులోకి తెచ్చింది. 2026లో ఇప్పటివరకు మధ్యధరా సముద్రం దాటే ప్రయత్నంలో దాదాపు 500 మంది మరణించడం లేదా గల్లంతవడం జరిగిందని ఐఓఎం తెలిపింది. ముఖ్యంగా శీతాకాలంలో స్మగ్లర్లు నడిపే పడవలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయని, చాలా సంఘటనలు నమోదు కావడం లేదని పేర్కొంది. 2011లో గడాఫీ మరణం తర్వాత లిబియాలో అస్థిరత పెరిగింది. ఆఫ్రికా దేశాల నుంచి యూరప్ కు వెళ్లే వలసదారులకు ఇది ప్రధాన మార్గంగా మారింది. హింస, దోపిడీ, బలవంతపు చాకిరీ వంటి భయానక పరిస్థితుల నుంచి తప్పించుకునేందుకే ప్రజలు ఇలాంటి ప్రమాదకర ప్రయాణాలకు సిద్ధపడుతున్నారు. ఈ నేపథ్యంలో, మానవ అక్రమ రవాణా నెట్‌వర్క్‌లను అరికట్టడంతో పాటు, వలసలకు చట్టబద్ధమైన, సురక్షితమైన మార్గాలను ఏర్పాటు చేయాలని ఐఓఎం అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చింది.

## వాటర్ మార్క్ తప్పనిసరిగా వేయాలి...

కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా రూపొందించే కంటెంట్‌ను గుర్తించడానికి, నియంత్రించడానికి వ్యవస్థలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు ఆదేశాలు జారీ చేసింది. చట్టవిరుద్ధమైన, అసభ్యకరమైన, తప్పుదారి పట్టించే విషయాలను నిరోధించడానికి ఆటోమేటెడ్ సాధనాలను అందుబాటులోకి తేవాలని సూచించింది.

కృత్రిమ మేధస్సుతో రూపొందించిన కంటెంట్ కొత్త సవాళ్లు విసురుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌కు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు తప్పనిసరిగా లేబుల్ వేయాలని ఆదేశించింది. కంటెంట్‌ను అందరు సులువుగా గుర్తించేలా ఆ లేబుల్ ఉండాలని స్పష్టం చేసింది. ఒకసారి దీనిని అప్లై చేశాక లేబుల్‌ను గానీ మెటా డేటాను గానీ తొలగించడానికి లేదా కనబడకుండా చేయడానికి వీలులేకుండా ఉండాలని పేర్కొంది. ఏఐ కంటెంట్‌ను దుర్వినియోగం చేస్తే పడే పెనాల్టీలు, శిక్షల గురించి వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి యూజర్‌కు సందేశాలు పంపించాలని ఆదేశాల్లో పేర్కొంది. ఏఐ జనరేటెడ్ లేదా డీప్ ఫేక్ కంటెంటును తొలగించాలని ప్రభుత్వం లేదా కోర్టులు ఆదేశించినప్పుడు దానిని మూడు గంటల్లోనే తొలగించాలని స్పష్టం చేసింది.

## తిరుమల కల్తీ లడ్డూ కేసులో కీలక మలుపు..
## రూ. 234 కోట్ల హవాలా.. రంగంలోకి దిగిన ఈడీ

తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి అంశం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా కలకలం రేపుతోంది. లడ్డూ వ్యవహారంలో జరిగిన పలు అవకతవకలను సీబీఐ సిట్ తన నివేదికలో వెల్లడించింది. నెయ్యి వాసన వచ్చేందుకు పలు రసాయనాలతో నెయ్యిని తయారు చేశారని సిట్ తెలిపింది. ఆర్థిక అవకతవకలు, అవినీతి ఇందులో ఉన్నాయని వెల్లడించింది. టెండర్ల మంజూరు, నెయ్యి సరఫరా, ల్యాబ్ పరీక్షల నివేదిక విషయంలో అవినీతి చోటు చేసుకుందని సిట్ గుర్తించింది.

సిట్ నివేదిక ప్రకారం కొన్ని కాంట్రాక్టుల ద్వారా వచ్చిన లాభాలను హవాలా మార్గంలో పలు నగరాలకు మళ్లించారు. ఢిల్లీ, చెన్నై, విజయవాడ, హైదరాబాద్ వంటి నగరాల్లో హవాలా నెట్ వర్క్ ల ద్వారా డబ్బు తరలింపులు జరిగాయి. సుమారు రూ. 234.5 కోట్లకు

పైగా డబ్బు హవాలా మార్గంలో తరలించారు. ఈ నేపథ్యంలో, ఈ వ్యవహారంలోకి ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగ ప్రవేశం చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ అధికారికంగా విచారణ ప్రారంభించింది. ఈడీ దర్యాప్తులో అసలైన నిజాలు, సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## వరల్డ్ బ్యాంక్ ర్యాంకింగ్స్ లో భారత్ పైపైకి!

వ్యాపార సౌలభ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్)లో గత ఐదేళ్లలో భారత్ ఏకంగా 79 ర్యాంకులు మెరుగుపరుచుకుంది. ఈ విషయాన్ని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద మంగళవారం లోక్‌సభలో ఒక లిఖితపూర్వక సమాధానంలో వెల్లడించారు. వరల్డ్ బ్యాంక్ గ్రూప్ గతంలో ప్రచురించిన ర్యాంకింగ్స్‌లో ఈ పురోగతి నమోదైందని ఆయన తెలిపారు.వరల్డ్ బ్యాంక్ 2020లో 'డూయింగ్ బిజినెస్ రిపోర్ట్' (ఐదీ=)ను నిలిపివేసిందని, దాని స్థానంలో 2024లో 'బీ-రెడీ' పేరుతో కొత్త అసెస్‌మెంట్‌ను ప్రారంభించిందని మంత్రి తెలిపారు. 180 దేశాల్లో వ్యాపార జీవితచక్రంలోని 10 అంశాల ప్రాతిపదికన ఈ అంచనా ఉంటుందని చెప్పారు. 2026లో విడుదల కానున్న మూడో బీ-రెడీ నివేదికలో భారత్‌ను కూడా చేర్చనున్నట్టు ఆయన వివరించారు.దేశంలో వ్యాపార వాతావరణాన్ని మెరుగుపరిచి, పెట్టుబడులను ఆకర్షించేందుకు పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (ఢూ××) పలు చర్యలు చేపట్టిందని జితిన్ ప్రసాద అన్నారు. ఇందులో భాగంగా 2014లో 'వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక' (దీ=ూా)ను ప్రారంభించినట్లు తెలిపారు. సింగిల్ విండో వ్యవస్థలు, భవన నిర్మాణ అనుమతుల సరళీకరణ, డిజిటల్ సేవలు వంటివి ఇందులో భాగమని పేర్కొన్నారు.ఈ ప్రణాళిక కింద ఇప్పటివరకు ఏడుసార్లు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పనితీరును అంచనా వేసినట్టు మంత్రి వివరించారు. దీని ద్వారా రాష్ట్రాల స్థాయిలో 9,700కు పైగా సంస్కరణలు అమలయ్యాయని తెలిపారు. అంతేకాకుండా, 2020లో ప్రారంభించిన 'నిబంధనల భారం తగ్గింపు' (=.జ.దీ) కార్యక్రమం కింద వ్యాపారాలు, పౌరులపై భారం మోపుతున్న 47,000కు పైగా నిబంధనలను గత ఐదేళ్లలో తగ్గించినట్లు మంత్రి స్పష్టం చేశారు.

## విశాఖ వాసులకు గుడ్ న్యూస్.. మెట్రో రైలు ప్రాజెక్టుకు పచ్చజెండా

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి భారీ శుభవార్త అందింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబుకు ఈ మేరకు ఈ సానుకూల స్పందన లభించడం గమనార్హం.సోమవారం రాత్రి ఢిల్లీకి చేరుకున్న సీఎం చంద్రబాబు, ఇవాళ పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. ఈ క్రమంలోనే కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విశాఖ మెట్రో ప్రాజెక్టుకు అనుమతి ఇస్తున్నట్లు ఖట్టర్ స్వయంగా చంద్రబాబుకు తెలిపినట్లు సమాచారం. ఈ నిర్ణయంతో విశాఖ మెట్రో ఏర్పాటులో కీలక ముందడుగు

పడినట్లయింది.విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెట్రో రైల్ ప్రాజెక్టులను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు కూడా పంపింది. తాజాగా చంద్రబాబు పర్యటన నేపథ్యంలో విశాఖ ప్రాజెక్టుకు ఆమోదం లభించడంతో త్వరలోనే పనులు ముందుకు సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. విజయవాడ మెట్రో ప్రతిపాదనపై కూడా త్వరలో స్పష్టత రావచ్చని అధికారులు భావిస్తున్నారు.

### అవిశ్వాసం తేలేదాకా
## కుర్చీ ఎక్కను..

లోక్‌సభలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. తనపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగి, పరిష్కారం లభించేంత వరకు స్పీకర్ స్థానంలో కూర్చోకూడదని ఓం బిర్లా సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇది తన నైతిక బాధ్యత అని, స్పీకర్ స్థానంపై సందేహాలు వ్యక్తమైనప్పుడు తక్షణం చర్చ జరగాలనే సందేశం ఇవ్వడానికే ఓం బిర్లా ఈ నిర్ణయం తీసుకున్నట్లు లోక్‌సభ సచివాలయ వర్గాలు వెల్లడించాయి. మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ సహా ఇతర విపక్షాలు ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి నోటీసు ఇచ్చాయి. స్పీకర్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని, ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని, ఇటీవల 8 మంది ఎంపీలను సస్పెండ్ చేశారని ఆరోపిస్తూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 94(ఢ) కింద ఈ నోటీసును సమర్పించాయి. దీనిపై సుమారు 120 మంది విపక్ష ఎంపీలు సంతకాలు చేశారు.ఈ నేపథ్యంలోనే ఓం బిర్లా ఈ నిర్ణయం తీసుకున్నారు. తన అభిప్రాయాన్ని మంగళవారం వివిధ పార్టీల నేతలకు, ప్రతిపక్ష నాయకులకు కూడా తెలియజేశారు. ప్రభుత్వం గానీ, ప్రతిపక్షాలు గానీ కోరినా తాను తన నిర్ణయాన్ని మార్చుకోబోనని ఆయన స్పష్టం చేసినట్లు సమాచారం.ఈ అవిశ్వాస తీర్మానంపై చర్చ బడ్జెట్ సమావేశాల రెండో భాగం తొలి రోజైన మార్చి 9న జరిగే అవకాశం ఉంది. అప్పటివరకు ఓం బిర్లా స్పీకర్ సీటుకు దూరంగా ఉండనున్నారు. పార్లమెంటరీ చరిత్రలో స్పీకర్‌పై పెట్టిన అవిశ్వాసం ఎప్పుడూ నెగ్గనప్పటికీ, తాజా పరిణామంతో బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరగడం ఖాయంగా కనిపిస్తోంది.

## చంద్రబాబు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయారు

తిరుమల లడ్డూపై సిట్ ఇచ్చిన రిపోర్ట్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి విమర్శలు గుప్పించారు. చంద్రబాబు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయారని ఎద్దేవా చేశారు. అందుకే కొంత మంది స్వాములను భయపెట్టి చంద్రబాబు లేఖలు రాయిస్తున్నారని ఆరోపించారు. పెద్ద జీయర్ స్వామితో బీఆర్ నాయుడు, ముద్దాడ రవిచంద్ర బలవంతంగా లేఖ రాయించారని అన్నారు. చంద్రబాబు ఆడుతున్న క్షుద్ర రాజకీయ క్రీడలో ఆధ్యాత్మికవేత్తలు కూడా నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాములను భయపెట్టి చంద్రబాబు ఏం సాధించాలనుకుంటున్నారో అర్థం కావడం లేదని అన్నారు. చంద్రబాబు రెడ్ బుక్ పాలన చివరకు పెద్ద జీయర్ స్వామిపైకి కూడా మళ్లిందని భూమన విమర్శించారు. కొంతమంది స్వాములకు భక్తి కంటే పైరవీలే ఎక్కువ అవసరమని అన్నారు. దర్యాప్తు సంస్థలు ఇచ్చిన నివేదికలపై ఎల్లో మీడియా దాడి చేస్తోందని మండిపడ్డారు. లడ్డూ అంశంలో రాజకీయ నాయకులకు ఎలాంటి సంబంధం లేదని సిట్ తన నివేదిలో స్పష్టం చేసిందని చెప్పారు. హైందవ సమాజానికి చంద్రబాబు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

## "హలో ఇండియా"
## అంటూ జగన్ మరో ట్వీట్

- మొదటి పేజి తరువాయి

వైద్య సదుపాయాలు వంటి మౌలిక వసతులు కల్పించకపోవడంతో గంటల తరబడి పిల్లాపాపలతో భక్తులు నరకయాతన అనుభవించారు" అని అన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ భక్తులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో, పోలీసులు వారిపై విచక్షణారహితంగా లాఠీలతో దాడి చేయడం అత్యంత బాధాకరమని జగన్ పేర్కొన్నారు. కేవలం ప్రచార విన్యాసాలు, ఘటన జరిగిన తర్వాత రొటీన్ సమీక్షలకే ప్రభుత్వం పరిమితమవుతోందని, జవాబుదారీతనం అన్నదే కనిపించడం లేదని ఆరోపించారు."2025 జనవరిలో తిరుపతి వైకుంఠ ఏకాదశి టోకెన్ల తొక్కిసలాటలో ఆరుగురు, ఏప్రిల్‌లో సింహాచలంలో గోడ కూలి ఏడుగురు, నవంబర్‌లో కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటలో తొమ్మిది మంది భక్తులు మరణించారు. ఈ ఘటనల తర్వాత కూడా ప్రభుత్వం గుణపాఠం నేర్చుకోలేదు. తిరుమల లడ్డూ వంటి పవిత్రమైన అంశాలను రాజకీయాల్లోకి లాగి కోట్లాది భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. ఇప్పుడు ఈ నీచ రాజకీయాలు రాష్ట్రంలోని అన్ని ఆలయాలకూ వ్యాపిస్తున్నాయి" అని జగన్ విమర్శించారు.సనాతన ధర్మం గురించి పదేపదే మాట్లాడే చంద్రబాబు, పవన్ కల్యాణ్.. భక్తులపై లాఠీ దెబ్బలు పడుతుంటే ఎందుకు మౌనం వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ ఘటనకు బాధ్యత వహించి, భక్తులకు క్షమాపణ చెప్పాలని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని జగన్ డిమాండ్ చేశారు.

పెన్ పవర్
మార్కాపురం - ప్రకాశం

# మత్స్యకారుల జీవనోపాధి కోసమే 'మీనోత్సవం'

**గుండ్లకమ్మలో 2.50 లక్షల చేప పిల్లలను విడుదల చేసిన మంత్రి గొట్టిపాటి**

**800 మంది వేటగాళ్లపై విచారణకు ఆర్డీఓ నేతృత్వంలో కమిటీ**




**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 10:**

మత్స్యకారులకు స్థిరమైన ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం 'మీనోత్సవం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా, అద్దంకి మండలం, మణికేశ్వరం గ్రామ పరిధిలోని గుండ్లకమ్మ నదిలో సుమారు 2.50 లక్షల చేప పిల్లలను ఆయన స్వయంగా విడుదల చేశారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా మంత్రి వివరించారు.

**మత్స్య సంపద పెంపే ధ్యేయం**

ప్రకృతి వనరులను మత్స్యకారుల ఉపాధికి అనుసంధానం చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన అని మంత్రి తెలిపారు. గతేడాది ఇదే గుండ్లకమ్మలో 20 లక్షల చేప పిల్లలను విడిచిపెట్టామని, మంగళవారం మరో 2.50 లక్షల పిల్లలను విడుదల చేయడం ద్వారా మత్స్య సంపదను గణనీయంగా పెంచుతున్నామని చెప్పారు. దీనివల్ల స్థానిక మత్స్యకారుల వేట పెరిగి వారి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మత్స్యకారులకు రాయితీపై బోట్లు, వలలు అందించడంతో పాటు, వేట నిషిద్ధ కాలంలో వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.

**వైసీపీ పాలనలో గుండ్లకమ్మ విధ్వంసం**

వైసీపీ హయాంలో గుండ్లకమ్మ ప్రాజెక్టును పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై మంత్రి గొట్టిపాటి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ నేతలు తమ ఇసుక దోపిడీ కోసం ప్రాజెక్టు గేట్లను కావాలనే విరగొట్టారు. నీటిని వృథాగా సముద్రం పాలు చేసి మత్స్యకారుల కడుపు కొట్టారు. ప్రాజెక్టు నిర్వహణను గాలికొదిలేసి వ్యవస్థను భ్రష్టు పట్టించారు అని విమర్శించారు.

**కూటమి ప్రభుత్వంలో గుండ్లకమ్మకు పునరుజ్జీవం**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాజెక్టుల పునరుద్ధరణపై దృష్టి పెట్టిందని మంత్రి వెల్లడించారు. దెబ్బతిన్న గుండ్లకమ్మ ప్రాజెక్టుకు యుద్ధ ప్రాతిపదికన కొత్త గేట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 2 టీఎంసీల నీటిని నిల్వ ఉంచుతున్నామని, ఇది అటు వ్యవసాయానికి, ఇటు మత్స్యకారుల వేటకు ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. నదుల్లో చేపల సంతతిని పెంచడం ద్వారా స్థానిక మత్స్యకారుల ఆదాయం పెరుగుతుందని, అందుకే లక్షల సంఖ్యలో చేప పిల్లలను విడుదల చేస్తున్నామని స్పష్టం చేశారు.

**అక్రమ వేటపై ఉక్కుపాదం.. తనిఖీలకు కమిటీ**

సందర్భంగా మీడియాతో మాట్లాడిన మంత్రి.. గుండ్లకమ్మ నదిలో నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న వేటపై మంత్రి గొట్టిపాటి సీరియస్ అయ్యారు. వలల సైజు తగ్గించి, చిన్న చేప పిల్లలను కూడా వదలకుండా పడుతూ మత్స్య సంపదను కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి చర్యల వల్ల నిజమైన మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ వేటను అరికట్టేందుకు ఆర్డీఓ, మత్స్యశాఖ జే.డీ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. సుమారు 800 మంది వేటగాళ్ల లైసెన్సులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించామన్నారు. అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా, వారి వెనుక ఎవరున్నా ఉపేక్షించేది లేదని, నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా మత్స్యకార సహకార సంఘం అధ్యక్షులు జి. పేరయ్య, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ సిహెచ్. శ్రీనివాసరావు, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, డీఎస్పీ లక్ష్మీనారాయణ, మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, మత్స్యశాఖ ఏ.డి (చీరాల) కృష్ణ కిషోర్, ఎమ్మార్వో శ్రీ చరణ్, ఎంపీడీవో వరూధిని, మత్స్యశాఖ ఎఫ్.డి.ఓలు సుభాని, రవీంద్ర, గ్రామ సర్పంచ్ మందా. రూత్ వేణి, ఐ.టీడీపీ అధ్యక్షులు షేక్. కరిముల్లా, కూటమి నాయకులు, స్థానిక మత్స్యకారులు పాల్గొన్నారు.

# అన్నం సరిగా పెట్టడం లేదు సార్...

**-మెనూ అసలు పట్టించుకోవడం లేదు -ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేసిన ఎస్సీ హాస్టల్ విద్యార్థులు**

**-వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఇంటూరి -ఉలవపాడులో ఆకస్మికంగా హాస్టల్ తనిఖీ**

**-ఎందుకిలా చేస్తున్నారంటూ సిబ్బందిపై ఆగ్రహం -మరోసారి తప్పు జరిగితే చర్యలు తప్పవని వార్నింగ్**




**ఉలవపాడు పెన్ పవర్, ఫిబ్రవరి 10:**

ఎమ్మెల్యే సార్ ! మా హాస్టల్లో భోజనం సరిగా పెట్టడం లేదు. చాలీచాలకుండా పెడుతున్నారు. మా వార్డెన్, మెనూ పట్టించుకోవడం లేదు. ఒకసారి మాట్లాడండి సార్ అంటూ ఉలవపాడు లోని ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. ఉలవపాడులో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే వెళ్లారు. జడ్పీ హైస్కూల్లో సభ అనంతరం, విద్యార్థులు ఎమ్మెల్యే దగ్గరకు వెళ్లి కంప్లైంట్ చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు పిల్లలను వెంటబెట్టుకుని పక్కనే ఉన్న హాస్టల్ లోకి హఠాత్తుగా వెళ్లారు. పిల్లల ముందే వార్డెన్, వంట మనిషిని నిలదీశారు. మెనూ సరిగా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. గతంలో కూడా ఇలాంటి ఫిర్యాదులే వచ్చాయని, అయినప్పటికీ మార్పు రాలేదని సీరియస్ అయ్యారు. ఈసారికి క్షమించి వదిలేస్తున్నాను, మరోసారి ఇలాంటి ఫిర్యాదు వస్తే ఊరుకునేది లేదు. చర్యలు కఠినంగా ఉంటాయి అంటూ హాస్టల్ సిబ్బందికి గట్టి వార్నింగ్ ఇచ్చారు. దీంతో పిల్లలు ఎమ్మెల్యే స్పందన పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గత ఏడాది ఇదే హాస్టల్ ను ఎమ్మెల్యే నాగేశ్వరావు సందర్శించగా, స్లాబ్ ఉరుస్తున్న సంగతిని పిల్లలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. తర్వాత ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, స్లాబును బాగు చేయించారు. మంగళవారం హాస్టల్ పరిశీలనలో ఈ విషయాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు.

# బీచ్ ఫెస్టివల్ నిర్వహణలో పొరపాట్లకు తావివ్వద్దు

**- జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు**

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 10**



ప్రకాశం జిల్లాలో ఈ నెల 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న పాకల బీచ్ ఫెస్టివల్ ను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా విజయవంతంగా నిర్వహించేలా అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, జిల్లా అధికారులతో సమావేశమై ఈ నెల 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న పాకల బీచ్ ఫెస్టివల్ నిర్వహణలో భాగంగా శాఖల వారీగా చేపట్టవలసిన ఏర్పాట్లపై సమీక్షించి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ పాకల బీచ్ ఫెస్టివల్ నిర్వహణపైకు సంబంధించి నోడల్ అధికారిగా జిల్లా పరిషత్ సిఈఓ ను నియమించడం జరిగిందన్నారు. పాకల బీచ్ ప్రాముఖ్యత జిల్లా ప్రజలతో పాటు ఇతర ప్రాంత ప్రజలకు తెలిసేలా పాకల బీచ్ ఫెస్టివల్ ను విజవంతంగా నిర్వహించేలా ఏ శాఖకు కేటాయించిన విధులను ఆ శాఖ అధికారులు సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న పాకల బీచ్ ఫెస్టివల్ కు వచ్చే సందర్శకుల ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. ముఖ్యంగా పారిశుధ్య , మరుగుదొడ్ల నిర్వహణ, తాగునీటి వసతి, పార్కింగ్ ఏర్పాట్లు పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బీచ్ ఫెస్టివల్ సందర్భంగా సందర్శకులకు ఆహ్లాదం కలిగించేలా వివిధ రకాల సాహస క్రీడలు, ఎగ్జిబిషన్, హెలికాప్టర్ రైడింగ్, లేజర్ షోతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలను, ఫుడ్ కోర్టులను నిర్వహిస్తున్నందున సంబందిత ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలన్నారు. బీచ్ ఫెస్టివల్ సందర్భంగా విచ్చేసే విఐపి, వివిఐపిల ప్రోటోకాల్ లో ఎలాంటి అశ్రద్ధ లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఫెస్టివల్ సందర్భంగా సందర్శకులకు అసౌకర్యం కలగకుండా అన్నీ ప్రాంతాల నుండి ఆర్ టి సి బస్సు లను నడపాలన్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అన్నీ శాఖలు సమన్వయంతో పనిచేసి పాకల బీచ్ ఫెస్టివల్ ను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, ఎస్డిసి శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకటేశ్వర రావు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు, డిఆర్డిఎ పిడి నారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, జిల్లా విద్యా శాఖాధికారి రేణుక, ఐసిడిఎస్ పిడి సువర్ణ, విద్యుత్ శాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శభాష్ రామయ్య.. నీ సేవలకు సలాం

**-ఎడ్లూరుపాడు శ్రీమంతుడు ఉండవల్లి రాములు**

**-ఉండవల్లి రాములు ను అభినందిస్తున్న పలు గ్రామాల ప్రజలు**





**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 10**

ప్రతి గ్రామంలో ఎందరో సిరిసంపదలు కలిగిన శ్రీమంతులు ఉన్నారు. కానీ వారికి సమాజం కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టే విశాల హృదయం లేదు. కానీ అందుకు భిన్నంగా జరుగుమల్లి మండలం ఎడ్లూరుపాడు కు చెందిన ఎన్నారై ఉండవల్లి రాములు శ్రీమంతుడు సినిమాలో మహేష్ బాబు లాగా తన సొంత నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ముఖ్యంగా రహదారులపై దృష్టి పెట్టారు. తన గ్రామాన్నే కాకుండా చుట్టుపక్కల గ్రామాల్లో కూడా తన సేవలను విస్తరింపజేసి నిస్వార్థమైన నిజమైన శ్రీమంతుడు అనిపించుకున్నాడు. ముఖ్యంగా ఎడ్లూరుపాడు నుండి వెంకటాద్రిపాలెం రోడ్డు ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ చేయడమే కాకుండా విశాలవంతమైన హైవే రోడ్డు లాగా అభివృద్ధి చేసి ప్రయాణికుల అభినందనలు పొందుతున్నారు. అంతేకాకుండా రెండు వైపులా పూడుకుపోయిన వర్షపునీరు పారే కాలువలు శుభ్రం చేసి వర్షపు నీళ్ళు సులభంగా పారే విధంగా రోడ్డు పక్కన ఉన్న రైతుల పొలాలు దెబ్బతినకుండా ఉండే విధంగా చేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి అవడానికి సహాయ సహకారాలు అందించిన మంత్రి, శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ రాజ్ కార్యాలయం డిఇ ఉన్నం మాలకొండయ్య సలహాలు, సూచనలు సహాయం గురించి ఈ సందర్భంగా ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్లూరుపాడు గ్రామానికి చెందిన ఎంతో మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా పాల్గొని సుమారు మూడు నెలలపాటు సమయం వెచ్చించి రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని వారందరికీ రాములు ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఈ రోడ్డు చాలా దుస్థితిలో ఉండి ప్రమాదాల గురై ఎంతోమంది చనిపోయిన దాఖలాలు ఉన్నాయి, అంతేకాకుండా యాక్సిడెంట్ కు గురై అంగవైకల్యం చెందిన వాళ్ళు ఉన్నారు ఇవన్నీ గమనించిన ఉండవల్లి రాములు సెప్టెంబర్ 2025 నుంచి పని మొదలుపెట్టి జనవరి 2026 నాటికి పూర్తి చేయడం జరిగింది. ప్రస్తుత రోడ్డు ఒక హైవే పైన వెళ్తున్న ఆహ్లాదకరమైన వాతావరణం కనిపిస్తుంది. అందే కాకుండా ఈ రోడ్డుపై ప్రతినిత్యం పదుల సంఖ్యలో పాఠశాలల వాహనాలు అంతేకాకుండా కొన్ని వందల మంది ప్రయాణం చేస్తూ ఉంటారు. ఈ రోడ్డు బాగు చేయించడం వలన అనంతసాగరం, ఎడ్లూరుపాడు విప్పగుంట, చౌటపాలెం, తిమ్మపాలెం, అగ్రహారం వరకు ప్రయాణం చాలా తేలికయింది. ఈ రోడ్డు విశాలంగా చేయడం వలన 100 మీటర్ల దూరంలో ముందువైపు వెనుక వైపు ఏ వాహనం వస్తుంది ఎవరు వస్తుందనేది కంటికి కనిపిస్తూ ప్రమాదాలు జరగకుండా ప్రయాణం చేయడానికి ఎంతో అనుకూలంగా తయారయింది. ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేసిన ఉండవల్లి రాములు ని వెంకటాద్రిపాలెం, అనంతసాగరం, ఎడ్లూరుపాడు, విప్పగుంట, గ్రామస్తులు ఎంతో మెచ్చుకున్నారు. స్వచ్ఛందంగా పాల్గొన్న వాలంటీర్ టీమును కూడా అభినందించారు. సమాజ సేవ చేయాలనుకునే ఎంతోమందికి ఉండవల్లి రాములు ఆదర్శంగా నిలిచారు అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.



# డాన్స్‌తో యువతను ఉత్సాహపరిచిన ఇంటూరి, దామచర్ల

**-కందుకూరులో ఉత్సాహంగా 2కె రన్ -పాకల బీచ్ ఫెస్టివల్ కు తరలిరావాలని నేతల పిలుపు**

**-2కె రన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, దామచర్ల సత్య -కోటారెడ్డి హాస్పిటల్ జంక్షన్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు సందడే సందడి**

**-భారీగా తరలివచ్చిన విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు**

**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 10**

పట్టణంలో నిర్వహించిన 2కె రన్ కార్యక్రమంలో పాటలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దామచర్ల సత్య డాన్స్ వేసి యువతను ఉత్సాహపరిచారు. ఈనెల 14, 15 తేదీలలో సింగరాయకొండ మండలం పాకాల వద్ద బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్న సందర్భంగా... ఆ కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు పట్టణంలో మంగళవారం 2కె రన్ నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, రాష్ట్ర మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, జెడ్పి సీఈవో చిరంజీవి, సబ్ కలెక్టర్ హిమవంశీ, డీఎస్పీ బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ అనూష, ఎంపీడీవో రత్నజ్యోతి, మండల విద్యాశాఖ అధికారి సుబ్బారెడ్డి తో సహా అనేకమంది అధికారులు, నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ పాఠశాలలు, కాలేజీల నుంచి వేల సంఖ్యలో తరలివచ్చిన విద్యార్థులు ఆటపాటలతో ఉత్సాహంగా గడుపుతూ సందడి చేశారు. కోటారెడ్డి హాస్పిటల్ జంక్షన్ నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ మన కందుకూరుకు దగ్గరలోని పాకల వద్ద ఈనెల 14,15 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించబోతున్న బీచ్ ఫెస్టివల్ లో అందరూ పాల్గొనాలని, కుటుంబ సభ్యులతో తరలివచ్చి సంతోషంగా గడపాలని పిలుపునిచ్చారు. ప్రజలకు వినోదం, ఉల్లాసం అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. నిత్యం ఒత్తిడితో, ఉరుకులు పరుగులతో జీవనం సాగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో బీచ్ ఫెస్టివల్ లాంటి



కార్యక్రమాలు ఎంతో ఊరటనిస్తాయని పేర్కొన్నారు. మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహించబోయే బీచ్ ఫెస్టివల్ లో అనేక వినోద కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు బీచ్ అందాలను తిలకించేందుకు హెలికాప్టర్ రైడ్ కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఇంకా ఇతర నాయకుల సహకారంతో బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని, కందుకూరు చుట్టుపక్కల ప్రజలంతా ఈ వేడుకల్లో పాలుపంచుకోవాలని దామచర్ల సత్య ఆహ్వానించారు. అలాగే



యువ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సారథ్యంలో కందుకూరు నియోజకవర్గం పారిశ్రామిక కేంద్రంగా మారబోతోందని సత్య చెప్పారు. లక్షల కోట్ల రూపాయలతో పరిశ్రమలు రాబోతున్నాయని అన్నారు. కందుకూరు ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున లభిస్తాయని చెప్పారు. తమ ప్రభుత్వం ప్రజల కోసం, వారి అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తుందని దామచర్ల సత్య పేర్కొన్నారు. అంతకుముందు కోటారెడ్డి హాస్పిటల్ జంక్షన్ వద్ద, సభా వేదికపై నాయకులు అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అక్కడ నుంచి విద్యార్థులు నినాదాలు చేసుకుంటూ ఉల్లాసంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, కూటమి పార్టీ నేతలు అధికారులు, ఫ్రైడ్ మీడియా ఈవెంట్స్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్టేట్ బ్యాంక్ సౌజన్యంతో విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ళు పంపిణీ





**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 10**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ ఆఫీస్ మేనేజర్ ఆధ్వర్యంలో సి ఎస్ ఆర్ యాక్టివిటీ కింద ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సుమారు 20 మందికి ఉచితంగా సైకిళ్ళు పంపిణీ చేశారు. పలుకూరు ,మాచవరం,పాలూరు కరేడు నాలుగు ఉన్నత పాఠశాలలో దూర ప్రాంతాల నుండి వచ్చే 20 మంది అమ్మాయిలకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఎస్బిఐ రీజనల్ మేనేజర్ అప్పల రాజు , ఆఫీసర్ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అమ్మాయిలందరూ చదువుకు దూరం కాకూడదని ఉద్దేశంతోటి ఈ సైకిల్ పంపిణీ కార్యక్రమం చేశాము అని తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు శర్మ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు దాతల దాతృత్వం ఎంతో ముఖ్యమని అన్నారు. ముఖ్యంగా బాలికల ఇబ్బందులను గుర్తించి గ్రామీణ ప్రాంత పేద పిల్లలకు సైకిళ్లు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడానికి దాతల సహాయ సహకారాలు అవసరమని అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడానికి అనేక చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బండ్ల గణేష్‌కు సంఘీభావం తెలిపిన కంచర్ల శ్రీకాంత్





**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు ఫిబ్రవరి 10**

తిరుపతిలో సినీ నిర్మాత బండ్ల గణేష్ ను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కలిసి తన సంఘీభావం తెలిపారు. రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని గత దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వంలో అక్రమంగా అరెస్టు చేసిన ఘటన పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయన ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థిస్తూ, 2024 ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత హైదరాబాద్ నుండి తిరుమల వరకు సుమారు 500 కిలోమీటర్ల పాదయాత్ర చేసి శ్రీ కలియుగ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటానని మొక్కుకున్న నా సోదరుడు, ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ తన పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేసి నేడు తిరుపతి అలిపిరి వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను కలుసుకుని శ్రీకాంత్ సంఘీభావం తెలిపారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధికి మొక్కు తీర్చేందుకు చేసిన ఈ పాదయాత్ర, చంద్రబాబు నాయుడు పై ఆయనకున్న అభిమానానికి నిదర్శనం అని శ్రీకాంత్ అన్నారు. 500 కిలోమీటర్ల పైగా సంకల్ప యాత్ర చేసిన బండ్ల గణేష్ ను శ్రీకాంత్ అభినందించారు.

## అభ్యసన సామర్థ్యాల పెంపు కోసం ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం -ఎంఈఓ రాజాల కొండారెడ్డి

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 10**

ప్రాథమిక స్థాయి విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాల పెంపు కోసం 75 రోజులపాటు ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి అన్నారు మంగళవారం ఆయన కోవిలంపాడు చింతపూడి నాగులవరం పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలఅబ పరిశీలించారు తెలుగు ఇంగ్లీష్ గణితం సబ్జెక్టులతో విద్యార్థుల ప్రగతిని పరీక్షించారు ట్రీమ్ కేటగిరి విద్యార్థులను మౌంటైన్ కేటగిరి 3 స్కై కేటగిరి కి వచ్చేలా తీర్చిదిద్దాలన్నారు ఎఫ్ హెచ్ 4 పరీక్షలు, ఫ్రీ పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.



# సైనికుల త్యాగాలతో దేశం సురక్షితం

**-వారి సేవలకు బిగ్ సెల్యూట్ -తీర ప్రాంత పరిరక్షణలో సిఐఎస్ఎఫ్ పాత్ర కీలకం**

**-ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు -సైనికుల సాహస యాత్రను ప్రశంసించిన ఎమ్మెల్యే**

**సిఐఎస్ఎఫ్ సైకిల్ యాత్రకు ఉలవపాడులో అపూర్వ స్వాగతం**





**ఉలవపాడు పెన్ పవర్, ఫిబ్రవరి 10:**

వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో... దేశ ఐక్యతను చాటుతూ 130 మంది సిఐఎస్ఎఫ్ జవాన్ల ఆధ్వర్యంలో చేపట్టిన కోస్టల్ సైక్లోథాన్ మంగళవారం మధ్యాహ్నం ఉలవపాడుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో పాటు అధికారులు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సైనికులకు ఘన స్వాగతం పలికారు. విద్యార్థుల కోలాటం నడుమ ప్రతి ఒక్కరికి పుష్పగుచ్ఛాలు అందిస్తూ హృదయపూర్వక స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక జడ్పీ హైస్కూల్లో జరిగిన సభలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ... దేశంలోని అన్ని ప్రాంతాలను కలుపుతూ 6,500 కిలోమీటర్ల దూరం సైకిల్ యాత్రకు పూనుకోవడం పెద్ద సాహసమని అన్నారు. దేశ ఐక్యతను చాటిచెప్పేలా యాత్ర నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. సముద్ర మార్గం ద్వారా ఉగ్రవాదులు ముంబైలోకి ప్రవేశించి మారణ హోమానికి పాల్పడిన విషయాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు గుర్తుచేస్తూ... దేశ భద్రత విషయంలో మోడీ ప్రభుత్వం మరింత కట్టిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రజలంతా సురక్షితంగా, ప్రశాంతంగా జీవనం గడపటానికి... సైనికుల త్యాగాలే కారణమన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే దేశభక్తిని పెంపొందించుకొని, దేశ సేవలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి ఐ ఎస్ ఎఫ్ ఎస్ డి ఎస్ సి షార్ శ్రీహరికోట సీనియర్ కమాండెంట్ ఎస్. హెచ్ సంజీట్ కుమార్, కందుకూరు డివిజనల్ పోలీస్ అధికారి సి. హెచ్ వి.బి సుబ్రహ్మణ్యం, డాక్టర్ సునీల్ కుమార్ సిఎంఓ, సిఐఎస్ఎఫ్, సిఐఎస్ఎఫ్ అధికారులు మండల తహసిల్దార్ టి. శ్రీనివాసులు, మండల ఎంపీడీవో బి సురేష్, కూటమి పార్టీ నేతలు, ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త సమ్మెకు జిల్లా ఎన్జీజీవోస్ అసోసియేషన్ మద్దతు

**- యన్ జి జి ఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె. శరత్ బాబు, ఆర్ సి హెచ్ కృష్ణా రెడ్డి**

**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ ఫిబ్రవరి 10**

భారతదేశ వ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఫిబ్రవరి 12, 2026న నిర్వహించనున్న జాతీయ సార్వత్రిక సమ్మెకు ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయం మేరకు, సమ్మెకు సంఘీభావంగా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని యన్ జి జి ఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె. శరత్ బాబు, ఆర్ సి హెచ్ కృష్ణా రెడ్డి లు పేర్కొన్నారు. నూతన కార్మిక చట్టాల రద్దు చేయాలని, వేతన సవరణ తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పి ఎఫ్ ఆర్ డి ఏ చట్టం రద్దు చేయాలని, పెండింగ్ బకాయిల చెల్లింపులు చేయాలని కోరారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల నియమితీకరణ, పెన్షనర్లకు అదనపు క్వాంటమ్ అమలు పీఎస్యూలు, సొసైటీలకు 62 ఏళ్ల పదవీ విరమణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ ఉద్యోగుల కోసం మెమో-57 అమలు చేయాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 12, మధ్యాహ్నం 1.00 గంటల నుండి 2.00 గంటల వరకు, ప్రకాశం జిల్లా కలెక్టరేట్ ఎదుట భోజన విరామ సమయంలో ఉద్యోగులతో సంఘీభావ ప్రదర్శన నిర్వహించాలని ఎన్టీజీవోస్ అసోసియేషన్, ప్రకాశం జిల్లా శాఖ నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, జేఏసీ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా కోరారు. అలాగే ప్రకాశం జిల్లా పరిధిలోని అన్ని



తాలూకా/ డివిజనల్ కేంద్రాలలో ఉద్యోగులు, కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో పాల్గొని, ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ తరపున సంఘీభావం తెలియజేయవలసిందిగా అన్నీ తాలూకా యూనిట్ కార్యవర్గ సభ్యులను కోరారు. ఈ సంఘీభావ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా లోని ఉద్యోగులందరిని ఈపిఐ కె. శరత్ బాబు, ఆర్ సి హెచ్ కృష్ణా రెడ్డి లు కోరారు.

# నివేశ స్థలాలపై తహసిల్దార్ విచారణ..



**పుల్లల చెరువు పెన్ పవర్ ఫిబ్రవరి 10**

పుల్లలచెరువు మండలంలోని చిన్న పిఆర్సి తండా గిరిజనులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలన్న సిపిఐ డిమాండ్‌పై మంగళవారం తాసిల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి విచారణ చేపట్టారు. ఈ మేరకు సిపిఐ నాయకత్వంలో గతంలో అందజేసిన వినతికి స్పందించిన రెవెన్యూ అధికారులు తండా ప్రజలకు నోటీసులు జారీ చేసి విచారణకు పిలిపించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమిని గుర్తించి సర్వే నిర్వహించి అర్హులైన వారికి స్థలాలు మంజూరు చేసేలా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సిపిఐ మండల కార్యదర్శి జి. గురునాథం నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్న పిఆర్సి తండా సిపిఐ శాఖ కార్యదర్శి దేవసోతు మంత్ర నాయక్ మాట్లాడుతూ, ఏళ్ల తరబడి నివాసముంటున్నా ఇళ్ల స్థలాలు లేక గుడిసెల్లో దుర్భర జీవితం గడుపుతున్నామని విన్నవించారు. ప్రభుత్వం స్పందించి నివాసయోగ్యమైన స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలని కోరారు. డిహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి పూర్ణకంటి తిరుమలయ్య మాట్లాడుతూ కొమరోలు రెవెన్యూ సర్వే నంబర్ 506/1లోని ప్రభుత్వ భూమిని సర్వే చేసి వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తండా నివాసులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి అండగా నిలిచిన వెంకటాద్రిపాలెం గ్రామస్తులు, ఉపాధ్యాయులు

**-విద్యార్థి వైద్యానికి రూ. 1,25,000 ఆర్థిక సహాయం**





**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 10**

పేద విద్యార్థి వైద్యానికి లక్షా ఇరవై ఐదు వేలు ఆర్థిక సహాయం అందించి దాతలు (వెంకటాద్రిపాలెం గ్రామస్తులు, ఉపాధ్యాయులు) తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఒక పేద కుటుంబానికి బాసటగా నిలిచారు. పట్టణ పరిధిలోని వెంకటాద్రిపాలెం కు చెందిన జడ బిట్టు అనే విద్యార్థి ఇటీవల తన ఇంటి వద్ద ఆడుకుంటూ గాయాలపాలైనాడు. ఆ విద్యార్థికి శస్త్రచికిత్స నిమిత్తం స్థానిక పాఠశాలలోని ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యాశాఖాధికారులు రూ. 1,25,000 చేయూత నందించారు. మంగళవారం డీవైఈఓ పీ. పీ నరసింహారావు, ఎంఈఓలు ఎం నాగ కుమార శర్మ, సుబ్బారెడ్డిలు బాధితుడిని ఇంటికి వెళ్ళి కుటుంబం సభ్యులను పరామర్శించి నగదు అందజేశారు.

**పాఠశాల తనిఖీ...:** పట్టణ పరిధిలోని వెంకటాద్రిపాలెం జనరల్ పాఠశాలలను కందుకూరు డీవైఈఓ పీ. పీ నరసింహారావు, ఎంఈఓలు ఎం. నాగ కుమార శర్మ, సుబ్బారెడ్డిలు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల లోని రికార్డులను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు జరుగుతున్న ఎఫ్ ఏ-4 పరీక్షలను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వెంకట్రావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలలో ఉచిత ప్రవేశాలను సద్వినియోగం చేసుకోండి



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఫిబ్రవరి 10**

పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యా హక్కు చట్టంలో ప్రైవేట్ పాఠశాలలలో ఒకటో తరగతి విద్యార్థులకు ఉచిత ప్రవేశ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు పీవీ కృష్ణారావు చెప్పారు. మార్కాపురం జిల్లా కేంద్రంలోని దోర్నాల బస్టాండ్ సెంటర్లో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పివి కృష్ణారావు నిర్వహించి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు నిండిన బాల బాలికలు ఒకటో తరగతి ప్రవేశానికి మూడు ప్రైవేటు పాఠశాలలను ఆన్లైన్ ద్వారా ఎంచుకోవచ్చుని తద్వారా ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు ప్రభుత్వమే వారికి కావలసిన ఫీజులను చెల్లిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందించే విద్యాహక్కు చట్టాన్ని పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల కేంద్రం లోని ఎంఈఓ కార్యాలయాలలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ సుబ్బారావు, చెంచయ్య, మధ్యప్రసాద్, సతీష్ బోయిన శీను, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ఇకనైనా తీరు మార్చుకో

**-2029 ఎన్నికల్లో మళ్లీ దారుణ ఓటమి తప్పదు -వైసీపీ నేతల తీరుపై ఎమ్మెల్యే ఇంటూరి ధ్వజం**

**-కల్తీ నెయ్యి పాపం మోయక తప్పదని ఆగ్రహం -55 మందికి 53.58 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**





**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 10**

2024 ఎన్నికల్లో ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించినప్పటికీ, జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నేతల పద్ధతి మారలేదని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. రాబోయే 2029 ఎన్నికల్లో, ఇంతకంటే దారుణ ఫలితాలు చూడక తప్పదని అన్నారు. కందుకూరులోని టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి దారుణాలు చూడలేక కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని అన్నారు. కనీసం ప్రతిపక్ష హోదా ఇవ్వడానికి కూడా ప్రజలు ఇష్టపడలేదని అన్నారు. అయినప్పటికీ వైసిపి నేతల్లో కొంచెం కూడా మార్పు రాలేదని, అధికార పక్షంపై బురదజల్లేలా ప్రతిరోజూ ఏదో ఒక కుట్ర చేస్తున్నారని విమర్శించారు. తిరుమల లడ్డు విషయంలో వైసిపి పెద్ద పాపం మూటగట్టుకుందని, కల్తీ నెయ్యి పాపాన్ని ఆ పార్టీ మోయాల్సిందేనని వ్యాఖ్యానించారు. కల్తీ నెయ్యి స్కాంను సిట్ నిర్ధారించినప్పటికీ, వైసీపీ నేతలు ఆ తప్పును సమర్థించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. అభివృద్ధితోపాటు ప్రజాసంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా ఖర్చు చేస్తోందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. అందులో పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 1089 మందికి సుమారు 9 కోట్ల రూపాయల చెక్కులు అందించామని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయగలుగుతున్నారని తెలిపారు. మొత్తం 55 మంది లబ్ధిదారులకు 53.58 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు, పార్టీ నాయకులు షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, షేక్ సలాం పాల్గొన్నారు.

## సమ్మెను జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ



**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 10**

ఫిబ్రవరి 12వ తేదీ జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కందుకూరు పట్టణంలో సిపిఐ, ఏఐటీయూసీ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. సిపిఐ నాయకులు కే వీరారెడ్డి, బి సురేష్ బాబు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి పాలన ప్రారంభమైనప్పటి నుంచి ప్రభుత్వ రంగాలను ప్రైవేటుపరం చేస్తూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు కేంద్ర కార్మిక సంఘాలన్నీ ఫిబ్రవరి 12వ తేదీ దేశభక్తి సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని కావున ప్రజలందరూ ఈ యొక్క సమ్మెకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి అధ్యక్షా కార్యదర్శులు కే మురళి, వై ఆనంద్ మోహన్, మాట్లాడుతూ 12వ తేదీ జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక సంఘాలతో పాటు రైతు సంఘాలు రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యు మాధవరావు, కే రామమూర్తి, హరిబాబు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే రమణమ్మ, పులి నాగేశ్వరరావు, సేలం వెంకటలక్ష్మి, ప్రకాష్, రమేష్, పెయింట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జె రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటూరిని మర్యాదపూర్వకంగా కలిసిన గ్రూప్-1 సాధించిన ఉదయ్ కుమార్



**ఉలవపాడు, పెన్ పవర్, ఫిబ్రవరి 10**

ఇటీవల ఏపీపీఎస్సీ ప్రకటించిన ఫలితాలలో వీరేపల్లి గ్రామ ఎస్.సీ కాలనీకి చెందిన గొల్లపూడి ఉదయ్ కుమార్ గ్రూప్- 1 ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా గ్రూప్-1 విజేత ఉదయ్ కుమార్ మంగళవారం స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావును కందుకూరులోని టీడీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎమ్మెల్యే ఇంటూరి గ్రూప్-1 సాధించిన ఉదయ్ కుమార్ ను అభినందిస్తూ, శాలువాతో సన్మానించారు. గతంలో ఉదయ్ కుమార్ గ్రూప్-2, ఎస్సై తో పాటు మరో 5 ఉన్నత ఉద్యోగాల పోటీ పరీక్షలలో పాల్గొని విజేతగా నిలిచి తన ప్రతిభను నిరూపించుకొని ఉన్నాడు. ఎమ్మెల్యేను కలసిన వారిలో టిడిపి నాయకులు గొల్లపూడి సత్యం, మిట్ట ఓబుల నాయుడు, దోనంపూడి నరసింహారావు, తాటితోటి ప్రభాకర్ రావు, గొల్లపూడి వెంకట్రావు మరియు వీఆర్వో సుదర్శన్, హరిబాబు, గొల్లపూడి రవి తదితరులు ఉన్నారు.

## పకడ్బందీగా పాసుపుస్తకాల పంపిణీ నిర్వహించాలి

**- సి.సి.ఎల్.ఏ. జయలక్ష్మి**






**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్‌పవర్ ఫిబ్రవరి 10**

రీ సర్వే పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని సి.సి.ఎల్.ఏ. జయలక్ష్మి తెలిపారు. మంగళవారం అమరావతి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో పురోగతిపై సమీక్షించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవాలని, నాణ్యత ప్రమాణాలతో ప్రక్రియ జరగాలని ఆమె స్పష్టం చేశారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ పి.రాజాబాబు ఇందులో పాల్గొన్నారు. జిల్లాలో సాధించిన పురోగతిని, లక్ష్యానికి చేరుకునేలా చేపట్టిన చర్యలను ఆయన వివరించారు.

**మండలస్థాయి అధికారులతో కలెక్టర్....:** మునిసిపల్ కమిషనర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ మంగళవారం ప్రత్యేకంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అందతున్న సేవలు, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, అక్షర ఆంధ్ర కార్యక్రమం, పారిశుధ్ద్యము, హౌసింగ్, తాగునీటి సరఫరా, పంచాయతీ రాజ్, ఉపాధి హామీ చట్టం కింద చేపట్టిన పనుల పురోగతి, పీ - 4 బంగారు కుటుంబాలు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. సేవలలో నిర్లక్ష్యం ఉండకూడదని, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వేలలో జిల్లా ప్రగతి మెరుగ్గా ఉండాలని స్పష్టం చేశారు.

## భక్తిశ్రద్ధలతో నారాయణస్వామి పల్లకి సేవ, గ్రామోత్సవం



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 10**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శ్రద్ధాభక్తులతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ పర్యవేక్షణలో పల్లకి సేవ, గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ మూర్తులను సుందరంగా అలంకరించి గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఆలయం పరిసరాలు భక్తిశ్రద్ధలతో మార్మోగాయి. బ్రహ్మోత్సవాల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శాంతిభద్రతలు, విద్యుత్, పారిశుద్ధ్య ఏర్పాట్లను పకడ్బందీగా అమలు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వివో గిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి, దేవస్థాన మాజీ కమిటీ సభ్యులు పాలపర్తి నారాయణరావు , ఆలయ సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని మహిళ దుర్మరణం

**మేదరమెట్ల జాతీయ రహదారిపై ప్రమాదం**

**- భర్త కళ్లెదుటే భార్య మృతి**



**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 10:**

ప్రకాశం జిల్లా, కొరిశపాడు మండలం, మేదరమెట్ల జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ ప్రాణాలు కోల్పోయింది. అతివేగంగా వచ్చిన సరుకు రవాణా లారీ ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి ఢీకొట్టడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొనంకి గ్రామానికి చెందిన మెడసరి మల్లేశ్వరి (42), తన భర్త వెంకటేశ్వర్లుతో కలిసి ద్విచక్ర వాహనంపై తమ్మవరం నుండి కొనంకి వెళ్తున్నారు. ఉదయం 11:30 గంటల సమయంలో వీరు మేదరమెట్ల వంతెన సమీపంలోని సర్వీసు రోడ్డు నుండి జాతీయ రహదారిపైకి వస్తుండగా, ఒంగోలు నుండి గుంటూరు వైపు వెళ్తున్న లారీ వీరి వాహనాన్ని వెనుక నుండి బలంగా ఢీకొట్టింది. లారీ డ్రైవర్ అజాగ్రత్తగా, అతివేగంగా వాహనాన్ని నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగింది. లారీ ఢీకొన్న ధాటికి వాహనం వెనుక కూర్చున్న మల్లేశ్వరి కింద పడగా, లారీ చక్రాలు ఆమెపై నుండి వెళ్లడంతో ఆమె అక్కడికక్కడే మరణించింది. ఆమె భర్త వెంకటేశ్వర్లు స్వల్ప గాయాలతో ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. తన కళ్లెదుటే భార్య మృతి చెందడంతో ఆయన కన్నీరుమున్నీరయ్యారు. సమాచారం అందుకున్న మేదరమెట్ల పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మేదరమెట్ల ఎస్.ఐ మహమ్మద్ రఫీ తెలిపారు.

# అక్షరాంధ్రపై అవగాహన కార్యక్రమం

**పొన్నలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 10**

మండలంలోని ఇప్పగుంట మాలపాడు చౌటపాలెం గ్రామపంచాయతీ పరిధిలో అక్షరాంధ్రపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు డివిజనల్ ఆఫీసర్ దాసరి రాంబాబు ఆయా గ్రామాలను సందర్శించి ప్రజలకు పాఠాలు బోధించడం జరిగినది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో తడి చెత్త, పొడి చెత్త ప్రమాదకర చెత్తను వేరు వేరుగా హరిత రాయబారులకు అందజేయవలసిందిగా తెలియజేశారు. అలాగే ఐ వి అర ఎస్ కాల్స్ గురించి ప్రజలకు ద్వారా అవగాహన కల్పించవలసిందిగా ఆదేశించారు. మండలంలో టాక్స్ మరియు నాన్-టాక్స్ వసూళ్లను 59.99 % మాత్రమే చేశారు. 100% పూర్తి చేయవలసిందిగా, అలాగే స్వర్ణ పంచాయతీ మొబైల్ యాప్ ద్వారా మాత్రమే వసూళ్లు చేయవలసిందిగా ఆదేశించారు. గ్రామం లో తడి చెత్త పొడి చెత్త సేకరణ సరిగా జరగటం లేదని హరిత రాయబారుల కొరత ఉన్నందున కొత్త వారిని వెంటనే అపాయింట్ చేసి ప్రతి రోజు చెత్త సేకరణ చేయవలసినది ఆదేశించారు.



గ్రామ సచివాలయం పరిధి లో జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పురోగతిని సమీక్ష 100 % పూర్తి చేయాలని సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. స్వామిత్వకి సంబందించి మిగిలిన పనులు పూర్తి చేసి 13 నోటిఫికేషన్ కి పంపవాల్సిందినగా ఆదేశించారు. ఈ కార్యక్రమం లో దాసరి రాంబాబు ,ఎంపీడీఓ సుజాత సుబ్రమణ్యశీ, వెంకట రావు, పంచాయతీ సెక్రటరీలు భారతి, నారాయణ నాయుడు, సచివాలయం సిబ్బంది, విద్యా వాలంటీర్ మనోజ, మౌనిక, నాయకులు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# చిమిడిదిపాడు, పొట్లూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**గుడ్లూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 10**

మండలంలోని చిమిడిదిపాడు, పొట్లూరులలో రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామలలో మండల వ్యవసాయ అధికారి బి.రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో లింగాకర్షక బుట్టల యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ పురుగుల-కీటకాల నియంత్రణకు కీటకాల ట్రాప్స్ పర్యావరణానికి అనుకూలమైనవి మరియు ఇది చౌకైన విధానం. రసాయనిక పురుగుమందుల అనవసర అధిక ఉపయోగం పంట పెట్టుబడి వ్యయాన్ని పెంచుతుంది మరియు మట్టి నాణ్యతకు హాని కలిగించేదిగానూ అంతేకాకుండా మానవుల అనారోగ్యానికి కూడా కారణమవుతుంది. కీటకాలు ఆర్థికపరంగా హాని దశను చేరే వరకు రసాయనాలను వాడకూడదన్నారు. కీటకాలు ఒక ప్రత్యేకమైన ఫేరోమోన్, రంగు, కాంతి, ఆహారం లేదా కోజీ షెల్టర్ వైపు ఆకర్షించబడతాయి. ఈ ఆకర్శితాలకు అనుగుణంగా కీటకాల ట్రాప్ లను వివిధ విధాలుగా ఉపయోగించబడతాయి. ఫెరోమోన్ ట్రాప్స్ సాధారణంగా కమ్యూనికేషన్ కోసం ఫేరోమోన్లను విడుదల చేసే కీటకాల కోసం ఉపయోగిస్తారు. ఫెరోమోన్స్ మేటింగ్ కోసం (సెక్స్ ఫేరోమోన్స్) వాటి భాగస్వాములను ఆకర్షించడానికి, ఇతర కీటకాలను ప్రమాదాల నుండి హెచ్చరించడానికి, మార్గదర్శకాలను ఇవ్వడానికి మరియు తమను తాము కూడగట్టుకోవడానికి విడుదల చేయవచ్చు. లార్వా వలన నష్టం కలిగించే పంటలలో సెక్స్ ఫేరోమోన్స్ అత్యంత ప్రభావవంతమైనవి. పెరోమోన్ ట్రాప్ అనేది ఎరలాగా లేదా రబ్బరు సెప్టాపై ఆడ సెక్స్ ఫేరోమోన్ లాగా మగ కీటకాలను ఆకర్షించడానికి ఉపయోగిస్తారు. అందులో మగ కీటకాలు చిక్కుకొంటాయి మరియు వెలుపలవైపు ఉండే ఆడకీటకాలను మేటింగ్ కాకుండా గర్భధారణను మరియు గుడ్లు పెట్టకుండానూ నిరోధించబడతాయి. ఈ కార్యక్రమంలో చిమిడిదిపాడు మరియు పొట్లూరు గ్రామ ఉద్యాన సహాయకులు డీ.వెంకటరావు , జీ.ఝాన్సీ గ్రామ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# అద్దంకి నియోజకవర్గంలో విద్యార్థులకు 7 వేల సైకిళ్ల పంపిణీ

**రాజకీయాలకు అతీతంగా 'తల్లికి వందనం' అమలు.. మంత్రి గొట్టిపాటి రవికుమార్**





**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 10**

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రకాశం జిల్లా, అద్దంకి నియోజకవర్గంలో ఇప్పటివరకు దాతల సహకారంతో 7 వేల మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశామని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్ తెలిపారు. మంగళవారం అద్దంకి నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థులకు సైకిళ్లను అందజేశారు.

**మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం..:** నియోజకవర్గ పరిధిలోని జే.పంగులూరు మండలం, కొండమంజులూరు గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాలును మంత్రి ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. అనంతరం అదే గ్రామంలో ఏర్పాటు చేసిన గోకులం షెడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

**రాజకీయ రంగులు లేని పాలన..:** బల్లికురవ మండలం, కొణిదెన గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 237 మంది విద్యార్థులకు మంత్రి సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంట్లో ఉన్న అర్హులైన విద్యార్థులందరికీ రాజకీయాలకు అతీతంగా రూ.15,000 చొప్పున తల్లికి వందనం సాయం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు అందించే పుస్తకాలు, బ్యాగులు, సైకిళ్లపై ఎటువంటి రాజకీయ రంగులు లేదా గుర్తులు లేకుండా స్వచ్ఛమైన రీతిలో అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ పథకాలు, విద్యా సామాగ్రి సక్రమంగా అందుతున్నాయో లేదో చూడాల్సిన పూర్తి బాధ్యత పాఠశాలల ప్రధానోపాధ్యాయులదేనని మంత్రి స్పష్టం చేశారు.?విద్యార్థుల రవాణా కష్టాలను తీర్చేందుకు సెయిల్, నెడ్ క్యాప్, ఆసిస్ట్ వంటి సంస్థలు సీఎస్ఆర్ నిధులతో ముందుకు రావడం అభినందనీయమని మంత్రి కొనియాడారు. అద్దంకి నియోజకవర్గంలో మరో 4 వేల మంది విద్యార్థులకు త్వరలోనే సైకిళ్లు పంపిణీ చేస్తామని వెల్లడించారు. సైకిళ్లపై పాఠశాలకు వచ్చే సమయంలో విద్యార్థులు తగిన జాగ్రత్తలు పాటించాలని, ఈ విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారికి దిశానిర్దేశం చేయాలని మంత్రి సూచించారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డైవర్షన్ పాలిటిక్స్ కోసమే శ్రీవారి లడ్డు పై తప్పుడు ఆరోపణలు

**ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, నియోజకవర్గం పరిశీలకులు కసుకుర్తి ఆదేన్న**

**లడ్డూ ప్రసాదంపై కొనసాగుతున్న చంద్రబాబు అబద్దాలు –బాత్రూమ్ కడిగే రసాయనాలు వాడారంటూ దిగజారుడు వ్యాఖ్యలు.**

**రాజకీయ లబ్ధి కోసమే శ్రీవారి కేంద్రంగా విష ప్రచారం దుర్మార్గం**

**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 10**

తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు చేసిన ప్రచారం అబద్ధమని సీబీఐ సిట్ చార్జిషీట్ సాక్షిగా బట్టబయలు కావడంతో తమపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకత నుంచి బయటపడ్డానికి కూటమి నేతలు డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా శ్రీవారి లడ్డు పై మరింత దుష్ప్రచారానికి తెగబడుతున్నారని ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, నియోజకవర్గం పరిశీలకులు కసుకుర్తి ఆదేన్న స్పష్టం చేశారు. కనిగిరి నియోజకవర్గం వైయస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో మంగళవారం మీడియాతో వారు మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు చేసిన కుట్రలే కూటమి ప్రభుత్వానికి ఉరితాడులా బిగుసుకున్నాయని వారు తెలిపారు. చేసిన తప్పుకు పశ్చాత్తాపం లేకుండా మరలా లడ్డూలో కల్తీ జరిగిందని ప్రజలను నమ్మించడం ద్వారా వైయస్సార్సీపీ నేతలను జైళ్లకు పంపించడమే లక్ష్యంగా ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. దీని ద్వారా తమకు నచ్చిన నివేదిక రాయించుకోవడమే ఏకసభ్య కమిషన్ ఏర్పాటు వెనుకున్న లక్ష్యమని తేల్చి చెప్పారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల్లో కోల్పోయిన విశ్వాసాన్ని తిరిగి సంపాదించలేక నానా అగచాట్లు పడుతోందన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు,మంత్రులు చేసిన తప్పుడు ప్రచారం ప్రభుత్వానికి ఉరి తాడులా బిగుసుకుందని,వైయస్ జగన్ ని రాజకీయంగా ఎదుర్కోలేక వైయస్సార్సీపీ మీద బురదజల్లి రాజకీయ లబ్ధి పొందాలన్న దుర్బుద్ధితో కలియుగదైవం శ్రీ వేంకటేశ్వరుడి లడ్డూ ప్రసాదంపై మోపిన నిందలు ఇప్పుడు కూటమి ప్రభుత్వాన్ని దహించి వేస్తున్నాయి. సీబీఐ సిట్ దర్యాప్తు చేసి



రూపొందించిన చార్జిషీట్‌లో జంతువుల కొవ్వు కలవలేదని ల్యాబ్ రిపోర్టుల ఆధారాలతో సహా వెల్లడించడంతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేసిన కుట్రలు బట్టబయలయ్యాయి. దాన్నుంచి బయటపడలేక చంద్రబాబు, పవన్ కళ్యాన్ సహా కూటమి నాయకులు పడరాని పాట్లు పడుతున్నారు. ఇప్పటికైనా చేసిన తప్పుకి పశ్చాత్తాపం ప్రకటించి ప్రజలకు క్షమాపణలు చెప్పకుండా నివేదిక తమకు అనుకూలంగా లేదనే ఆవేదనతో ఇంకా దిగజారిపోయి తప్పుల మీద తప్పులు చేస్తున్నారు. లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు కలిసిందని ఎలాగైనా ప్రజలను నమ్మించడానికి స్వామి వారి పవిత్రతను ఇంకా దెబ్బతీయడానికి కూడా వెనుకాడటం లేదన్నారు. సీఎంగా ఉన్న చంద్రబాబు భక్తుల విశ్వాసాలను మరింత దెబ్బతీసేలా బాత్రూమ్ క్లీనింగ్‌కి వాడే హార్పిక్ వంటి కెమికల్స్‌ని లడ్డూ తయారీకి వాడారని దిగజారుడు వ్యాఖ్యలు చేశాడు. నిజంగా ఆయన చెప్పినట్టు అలాంటి ప్రాణాంతకమైన కెమికల్స్‌తో లడ్డూని తయారు చేస్తే తిన్నవారు బతికుంటారా? ప్రశ్నించారు. తిరుమలేశుడు మా ఇంటి దైవం అని చెప్పుకుంటూనే ఆయన ప్రతిష్టను దెబ్బతీసేలా భక్తుల విశ్వాసాలను ప్రశ్నార్థకం చేసేలా వ్యవహరించడం కరెక్టా కాదా అనే ఆలోచన చేయడం లేదన్నారు.కూటమి అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి రాజకీయ ప్రయోజనాల కోసం చంద్రబాబు అనుక్షణం తిరుమల శ్రీవారిని



వివాదాల్లోకి లాగుతున్నారు. రెండు, మూడు రోజులపాటు ఆయనే ఎల్లో మీడియాలో మరియు టిడీపీ సోషల్ మీడియాలో ప్రచారం చేయించి దాన్ని తీసుకొచ్చి పత్రికలు రాశాయని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు. ఆవు కొవ్వు, పందికొవ్వు, చేపల నూనె కలిసిందని వారు చేసిన ప్రచారం సీబీఐ సిట్ చార్జిషీట్‌తో వికటించడంతో బాత్రూమ్‌లు కడిగే రసాయనాలు వాడారు అంటూ కొత్త డ్రామాకు ఉత్తర లేపారని వారన్నారు. ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసి ఎలాగైనా తాము అనుకున్నట్టు వైయస్సార్సీపీ నాయకులను జైళ్లకు పంపాలనే దురుద్దేశంతో ఇలాంటి తప్పుడు సాంప్రదాయానికి చంద్రబాబు తెరదీశాడు. వైయస్ జగన్ ప్రతిష్టను దిగజార్చడమే లక్ష్యంగా ఇలాంటి చౌకబారు రాజకీయాలు చేస్తున్నారని,ఇప్పుడు కూడా చంద్రబాబు తన రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చడం కోసమే వైయస్ జగన్ ని, వైయస్సార్సీపీని ఇబ్బంది పెట్టడం కోసం చేస్తున్న దుశ్చర్య అని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో షేక్ అబ్దుల్ గఫార్,మడతల కస్తూరి రెడ్డి,ఓకే రెడ్డి, గాయం బలరామిరెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి,యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, రాచపూడిమాణిక్యరావు , పులి శాంతి,తమ్మనేని సుజాత, వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్ ను కలిసిన డి.జి పేట వైయస్సార్సీపి యువ నాయకులు




**సిఎస్ పురం , పెన్ పవర్ ఫిబ్రవరి 10**

చెన్నై లో జరిగిన ఓ వివాహ వేడుకలలో పాల్గొనేందుకు చెన్నైకి వెళ్లిన మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని మండలంలోని డిజిపేట గ్రామానికి చెందిన పలువురు వైసిపి యువ నాయకులు కలిశారు. జగన్మోహన్ రెడ్డిని కలిసిన వారిలో రేగలగడ్డ పెద్ద నరసింహులు, చిన్ననరసింహులు, సృజన, గుమ్మా మురళి, చెవుల మాల్యాద్రి, చెవుల రమేష్, చెవుల మమత, మేడిపోయిన నాగేష్, బైరబోయిన గురు కృష్ణ, మితికేల రామతీర్థం, మేకల ఏడుకొండలు ఉన్నారు.

## అంబవరం పాఠశాలలో 14 న పూర్వ విద్యార్థుల సమావేశం

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 10**



అంబవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమావేశం ఈ నెల 14 వ తేదీ న నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కార్యదర్శులు ఎంవి (నేతాజీ) సుబ్బారెడ్డి, గుంటిమడుగు కృష్ణంరాజు లు తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం ఇప్పటి వరకు చేపట్టిన పనులు, ఇప్పటినుంచి చేయాల్సిన పనులపై చర్చించడం జరుగుతుం దని వివిధ ప్రాంతాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులందరూ ఈ సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

## కోటా రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 10**

గిద్దలూరు మండలం తిమ్మాపురం గ్రామంలో కోటా రమేష్ కుటుంబాన్ని మంగళవారం గిద్దలూరు వైసిపి నాయకులు ఏపీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల కోట ఆదిలక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. తిమ్మాపురంలో వారి ఇంటికి వెళ్ళి ప్రవీణ్ కుమార్ రెడ్డి కోటా రమేష్ కుటుంబాన్ని పరామర్శించడంతో పాటు గతంలో పిడతల రాంభూపాల్ రెడ్డి తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.వారితో కాసేపు మాట్లాడారు. కార్యక్రమంలో సూర పాండురంగారెడ్డి,చోళ్ళవీడు ఎంపిటిసి సుబ్బారాయుడు, ముడియం వెంకటరామిరెడ్డి బ్రహ్మం స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## వాగుమడుగు,చింతగుంటలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**కొనకనమిట్ల పెన్ పవర్ ఫిబ్రవరి 10**

కొనకనమిట్ల మండలంలోని చింతగుంట,వాగుమడుగు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి ప్రకాష్ రావు ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ 2025--26 రబీ సీజన్‌లో సాగుచేసిన ప్రతి పంటను రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు.రైతులు పంట నమోదు చేసుకోవడంతో పాటు రైతు నమోదు సంఖ్య (రైతు ఐడి) కలిగి ఉండాలని,రైతు రిజిస్ట్రేషన్ ఐడి ఉన్నప్పుడే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయ పథకాల లబ్ధి పొందగలరని తెలిపారు.పంట నమోదు,రైతు ఐడి కోసం సంబంధిత రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి విక్రమ్,గ్రామ వ్యవసాయ సహాయకులు సాయి లక్ష్మి,పవన్,రైతులు పాల్గొన్నారు.

# అడవులు ,వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు






**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 10**

అడవులు, వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు మంగళవారం కొమరోలు మండలం చింతలపల్లె గ్రామములో అటవీ శాఖ అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. బేస్తవారిపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం వీరస్వామి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆ సందర్భంగా ఎఫ్ ఆర్ ఓ వీరస్వామి మాట్లాడుతూ, అడవులను, వన్యప్రాణులను, పర్యావరణాన్ని, నీటి వనరులను రక్షించుకోవలసిన బాధ్యత అవసరం అందరికీ ఉన్నదని ఆయన తెలిపారు. అడవులను సంరక్షించుకోవడం వలన అడవులలోని చెట్లు ఏపుగా పెరిగి అడవులకు అందాన్ని తెస్తాయని, అంతేకాక వన్యప్రాణులకు రక్షణగా ఉంటాయని, ఇక వర్షాలు కూడా అధికంగా కురుస్తాయని ఆయన వివరించారు. అడవులకు నిప్పు పెట్టడం నేరమే కాకుండా ఎంతో ప్రమాదకరమని ఆయన చెప్పారు .అడవులు నరకటం , అడవులకు నిప్పు పెట్టడం, అక్రమంగా కలపను తరలించడం లాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణకు అడవులు ఎంతో దోహదపడతాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ అడవులను, వన్యప్రాణులను, పర్యావరణాన్ని, నీటి వనరులను కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉన్నదని ఆయన తెలిపారు .విద్యార్థులు కూడా అడవులపై అవగాహన పెంచుకొని, వారి గ్రామాలలో ప్రజలకు అడవుల పరిరక్షణపై కలిగే ప్రయోజనాలను వివరిస్తూ అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో కొత్తపల్లి లో గల ఎస్బిఎన్ఆర్ఎమ్ పాఠశాల యాజమాన్యం ప్రతినిధి వై రేవతి ,ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు , ఉపాధ్యాయులు ,విద్యార్థులు, చింతలపల్లి సెక్షన్ ఆఫీసర్ వి రాజేష్ ,ఎఫ్ బి ఓ లు, బేస్ క్యాంపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12వ తేదీన జాతీయ సమ్మెను జయప్రదం చేయాలి

**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 10**

సిఐటియు ఆధ్వర్యంలో ఈ నెల 12 న నిర్వహించనున్న జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నుండి వైయస్సార్ విగ్రహం మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి టి ఆవులయ్య మాట్లాడుతూ నాలుగు లేబర్ కోర్స్ రద్దు చేయాలని. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని. స్కీం వర్కర్లు లను కార్మికులుగా గుర్తించాలని. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పాత చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని. ఆటో, ముఠా, వివిధ రంగాలలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని..విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ ఆపాలని. సిపిఎస్ రద్దు, ఓ పి ఎస్ అమలు చేయాలని. ప్రభుత్వ ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ చేశారు.



12న జరుగు జాతీయ సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో ముఠావర్కర్స్ యూనియన్ నాయకులు పి శ్రీనివాసులు, ఎన్ వీరయ్య, ఓబులేసు, చంద్రశేఖర్, చందు, సిఐటియు నాయకులు బి పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో శివాలయం ఏర్పాట్లను పరిశీలించిన సీఐ రాజేష్ కుమార్



**పొదిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 10**

పొదిలి పట్టణంలోని నిర్మామహేశ్వర స్వామి ఆలయం వద్ద జరగనున్న శివరాత్రి బ్రహ్మోత్సవాలను పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్ కుమార్ పరిశీలించారు. మంగళవారం నాడు శివాలయాన్ని పరిశీలించిన సీఐ రాజేష్ కుమార్ భద్రత ఏర్పాట్ల పట్ల పలు సూచనలు సలహాలు అందించారు. శివరాత్రి, రథోత్సవ సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లను చేయాలని ఆయన ఆలయ కమిటీ చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య సీఐ రాజేష్ కుమార్ ను శాలువాతో సత్కరించి, తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్




**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 10**

మండల కేంద్రంలోని సి ఎస్ పురం పోలీస్ స్టేషన్ ను మంగళవారం కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించిన డీఎస్పీ, పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఎస్సై వెంకటేశ్వర నాయక్ కు సూచించారు.డయల్-100 కాల్స్ వచ్చిన వెంటనే స్పందించే విధానంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ప్రజలకు తక్షణ సేవలు అందేలా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అలాగే స్టేషన్లోని ట్యాబ్ ల పనితీరు, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గదులు, చుట్టుపక్కల ప్రాంతాలను తనిఖీ చేసి భద్రతా ఏర్పాట్లపై సూచనలు చేశారు. గ్రామాల్లో దొంగతనాలు జరగకుండా నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, ప్రత్యేక కెమెరాల ఏర్పాటు ద్వారా పర్యవేక్షణ పెంచాలని తెలిపారు. నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని సిబ్బందికి సూచించారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆహారంలో మెనూ తప్పక పాటించాలి

**- రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఇండేల లక్ష్మీరెడ్డి**





**కలెక్టరేట్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 10**

విద్యార్థుల కి అందించే ఆహారంలో మెనూ తప్పక పాటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఇండేల లక్ష్మీరెడ్డి చెప్పారు.

మంగళవారం చీమకుర్తి లో ప్రాథమిక ఉన్నత పాఠశాల, గిరిజన గురుకుల బాలుర విద్యాలయాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. మొదట ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకి స్వయంగా వడ్డించారు. ఆయన కూడా రుచి చూసి బాగుందని కితాబిచ్చారు. అక్కడ స్టాక్ రూమ్ ను పరిశీలించారు. పాఠశాల విద్యార్థులను రోజు ఫుడ్ మెనూ ప్రకారమే పెడుతున్నారా లేక మేము వస్తున్నామని ఇలా చేసారా అని ఆరా తీశారు. విద్యార్థుల రోజు ఇలానే ఉంటుంది సార్ అని చెప్పడం, ఫుడ్ రుచిగా , నాణ్యంగా ఉండటం వల్ల ఆయన సంతృప్తి వ్యక్తం వ్యక్తం చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల విద్యాలయాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకి అందించే ఆహారంలో మెనూ సరిగా పాటించకపోవడం , పప్పు పలచగా ఉండటం , కూరగాయలతో కూడిన కూర చెయ్యక పోవటం తో ఆయన వంట సిబ్బందిని మందలించారు. మెనూ పాటించకపోతే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డీడీ సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి వరలక్ష్మి, డి.ఎస్.వో. పద్మశ్రీ, డి.ఎం సివిల్ సప్లైస్ అధికారి వరలక్ష్మి, సమగ్ర శిక్షా జిల్లా బాలిక సంరక్షణ అధికారి హేమలత తదితర అధికారులు పాల్గొన్నారు.

# దేశ రక్షణ.. మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం

### – సీఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ సంజీత్ కుమార్

### – తీరప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ ఒంగోలు నుండి ముందుకు సాగిన సీఐఎస్ఎఫ్ జవాన్లు చేపట్టిన సైకిల్ ర్యాలీ






**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 10**

దేశ శాంతి భద్రతల పరిరక్షణలో కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సీఐఎస్ఎఫ్) కీలకమైన పాత్ర పోషిస్తున్నదని, సురక్షిత తీరం, తీర ప్రాంతాల పరిరక్షణతో పాటు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో సీఐఎస్ఎఫ్ సైకిల్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు సీఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ సంజీత్ కుమార్ తెలిపారు. వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్ -- 2026 పేరిట చేపట్టిన ఈ సైకిల్ యాత్ర, తొమ్మిది రాష్ట్రాల్లో 6,500 కిలోమీటర్ల దూరం ప్రయాణించనుంది. ఈ ర్యాలీని జనవరి 28వ తేదీన కోల్‌కతా నుంచి ప్రారంభించి, కేరళ రాష్ట్రం కొచ్చి వరకు కొనసాగించి ఫిబ్రవరి 23వ తేదీన ముగించనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం సీఐఎస్ఎఫ్ సైకిల్ ర్యాలీ ఒంగోలు జిల్లా పోలీస్ కార్యాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీవి.హర్షవర్ధన్ రాజు, ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, ఎన్‌సీసీ విద్యార్థులు సీఐఎస్ఎఫ్ జవాన్లకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ సంజీత్ కుమార్ మాట్లాడుతూ, 100 మందికి పైగా సైకిలిస్టులతో ఈ సైకిల్ ర్యాలీని నిర్వహిస్తున్నామని తెలిపారు. సముద్ర తీర ప్రాంతాల రక్షణతో పాటు, దేశంలోని యువత మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఎదుర్కొనే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ సైకిల్ ర్యాలీని ప్రతిరోజూ సుమారు 150 నుంచి 160 కిలోమీటర్ల మేర కొనసాగిస్తున్నామని, సీఐఎస్ఎఫ్ సిబ్బంది తమ ధైర్య సాహసాలు, క్రమశిక్షణతో ర్యాలీని విజయవంతంగా ముందుకు తీసుకెళు తున్నారని వివరించారు. తీర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు తీర భద్రత ప్రాధాన్యత, దేశ రక్షణలో వారి పాత్ర, భద్రతా దళాలకు వారు అందించవలసిన సహకారం గురించి ఈ ర్యాలీ ద్వారా వివరించబడుతోందన్నారు. దేశ భద్రతలో కోస్టల్ సెక్యూరిటీకి అత్యంత ప్రాధాన్యత ఉందని, అందుకు ప్రజల సంపూర్ణ సహకారం అవసరమన్నారు. వందేమాతరం రచించి 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మాతృభూమి రక్షణ, దేశం కోసం త్యాగాలు చేయాల్సిన బాధ్యత వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో ఈ సైకిల్ యాత్రను చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటివరకు 14 రోజులుగా నిరంతరంగా సైకిల్ ర్యాలీ కొనసాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ర్యాలీలో మహిళా జవాన్లు కూడా ఉత్సాహంగా పాల్గొంటుండటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ విక్రమ్ సింగ్, ఎస్బి డిఎస్పి చిరంజీవి, ఒంగోలు డిఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సీఐ విజయకృష్ణ, ఒంగోలు ట్రాఫిక్ సీఐ జగదీష్,ఎస్సైలు, ఆర్ఐలు సీతారామి రెడ్డి, రమణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులే స్వయంగా పంట నమోదు చేసుకోవచ్చు

### ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

### వ్యవసాయ అధికారి సంగమేశ్వర్ రెడ్డి




**త్రిపురాంతకం పెన్ పవర్ ఫిబ్రవరి 10**

త్రిపురాంతకం మండలం అన్నసముద్రం మరియు మేడపి గ్రామం లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో భాగంగా బంగారం మండల వ్యవసాయ అధికారి బి. సంగమేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 20 వ తారీకు పంట నమోదు కు చివరి తేదీ అని తెలిపారు కావున రైతులు అందరు రబీ సీజన్ లో పంటనమోదు చేయించుకోవాలి ని తెలిపారు ఈ సారి రైతులే ఇ్యాూ×మీా 2.0 యాప్ ను ప్లే స్టోర్ నందు డౌన్లోడ్ చేసుకొని రైతు లాగిన్ లో లాగిన్ అయ్యి రైతులే స్వయంగా పంట నమోదు చేసుకోవాలి అని సూచించారు మరియు రైతులందరు కూడా రైతు ఐడి, (భూ ఆధార్ ) తప్పకుండా చేయించుకోవాలని తెలిపారు.సంక్షేమ పథకాల జీవనాడి –రైతు ఐడి, అని తెలియచేసారు, అదే విధంగా గ్రామంలోని వరి, మొక్కజొన్న పంటలను సందర్శించి, పంటలోని తెగుళ్లు, పురుగులు వాటి ప్రభావం పై ఎటువంటి చర్యలు, జాగర్తలు తీసుకోవాలో రైతులకు తెలియచేసారు.అదే విధముగా వరిలో కాండం తోలుచు పురుగు ఉదృతి కనిపించంచటం జరిగింది, కాండం తోలుచు పురుగు నివారణకు 3 జి గుళికలను 10 కేజీలు ఎకరానికి చల్లు కోవాలి అని సూచించరు. ఈ కార్యక్రమం లో రైతులు, గ్రామం పెద్దలు అదేవిధంగా గ్రామ వ్యవసాయం సహాయకులు పి లాలు నాయక్,మురళి పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వేణుగోపాలస్వామి రథోత్సవం

### ఆకట్టుకున్న గణేష్ రెడ్డి యూత్ ఏర్పాటు చేసిన పాటకచేరి

**మార్కాపురం ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ 10**

తార్లుపాడు గ్రామంలో వెలిసిన శ్రీ వేణుగోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి స్వామివారి రథోత్సవం భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సందర్భంగా తర్లుపాడు వైసీపీ పార్టీకి చెందిన గణేష్ రెడ్డి యూత్ ఏర్పాటు చేసిన పాటకచేరి కార్యక్రమం ఆకట్టుకుంది. పాటకచేరిలో కళాకారులు వైఎస్ఆర్ సీపీ కి చెందిన పాటలు,డాన్సులు వేయడంతో చూస్తున్నా ప్రజలను ఉర్రూతలు ఊగించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నా రాంబాబు, వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వెన్నా హనుమారెడ్డి, జడ్పిటిసి వెన్న ఇందిరా ,మాజీ యం.పి.పి.గాయం శ్రీనివాసరెడ్డి ,మాజీ మర్కెట్ యార్డ్ చైర్మన్ గొలమారి శ్రీనివాస రెడ్డి,మాజీ కార్పొరేషన్స్ చైర్మన్ డాక్టర్ షంషీర్ అలీ బేగ్ పాల్గొన్నారు.





# యం.ఎల్.సి. కంచర్ల శ్రీకాంత్‌కు ఘన స్వాగతం పలికిన ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్








**పామూరు , పెన్ పవర్, ఫిబ్రవరి10**

ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు, పామూరు పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ ఆహ్వానం మేరకు, ప్రభుత్వ విప్, శాసన మండలి సభ్యులు, కుప్పం ప్రాంత అభివృద్ధి ప్రాధికారికారిక సంస్థ చైర్మన్ కంచర్ల శ్రీకాంత్ పట్టణంలోని నెల్లూరు రోడ్డులో ఉన్న ఏఆర్ రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కంచర్ల శ్రీకాంత్‌కు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పూల బొకే అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ మా కార్యాలయానికి మీరు విచ్చేయడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ప్రకాశం జిల్లాకు చెందిన మీరు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో కుప్పం ప్రాంత అభివృద్ధి ప్రాధికారిక సంస్థ చైర్మన్‌గా నియమితులవడం మన జిల్లాకే గర్వకారణమని ఆకుపాటి కొనియాడారు. భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు చేపట్టాలని ఆకుపాటి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కంటా కోటయ్య, గుత్తి మహేష్ జాజం మధు, వేముల జయ రాములు, బండి రమేష్, బత్తుల సుబ్బారావు, దాసరి రమణయ్య, బొమ్మినేని రవి, పెద్దిశెట్టి గణేష్, పత్తి వెంకటేశ్వర్లు,దుర్గం శ్రీకాంత్, వేముల రమేష్, కేశవ రాయి విష్ణు వర్ధన్, ఒంగోలు బాబు, రాజు, పావులూరి సూరి, తియ్యపిండి కార్తీక్, గోసుల సురేంద్ర, కంపా పెంచలయ్య, గంజిగుంట్ల సుధాకర్, గంజిగుంట్ల సుబ్రహ్మణ్యం, పలువురు పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు పాల్గొన్నారు.

# సి ఎస్ పురం పాఠశాలకు పూర్వ విద్యార్థులు సామాగ్రి అందజేత



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 10**

### అభినందించిన హెచ్ఎం ఖాదరున్నీషా బేగం

మండల కేంద్రంలోని సి ఎస్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 2000 నుండి 2005 సంవత్సరాల మధ్య ఈ పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి చదివిన షేక్ వహీద్ , యం చిరంజీవి, బి శోభన్ బాబు, బి జాన్ బాబు, షేక్ రహెన సుల్తాన్ మొదలగు పూర్వ విద్యార్థులు మంగళవారం సుమారు రూ.35 వేల విలువైన రెండు బీరువాలు, రెండు గంగాళాలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసాబేగం సమక్షంలో పాఠశాలకు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, ప్రస్తుత విద్యార్థులు హాజరై పూర్వ విద్యార్థుల సేవా భావాన్ని అభినందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసాబేగం మాట్లాడుతూ, "పూర్వ విద్యార్థులు తమ పాఠశాలను గుర్తుంచుకుని సహాయం అందించడం ఎంతో సంతోషకరం. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రస్తుత విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సామాగ్రి అందించడం అభినందనీయమని అన్నారు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మాకు మంచి విద్యను అందించి జీవితంలో ముందుకు నడిపిన పాఠశాలకు కృతజ్ఞతగా సామాగ్రిని అందజేశామని అన్నారు పూర్వ విద్యార్థుల సేవా కార్యక్రమం పాఠశాల విద్యార్థుల మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత బలపరిచిందని పదవులు అభిప్రాయపడ్డారు పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకరించిన విద్యార్థులకు పాఠశాల సిబ్బంది అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# భైరవకోనలో మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష

### భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి ఎమ్మెల్యే ఉగ్ర

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 10**



జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రం భైరవకోనలో రానున్న మహాశివరాత్రి మహోత్సవానికి అవసరమైన ఏర్పాట్లపై కనిగిరి శాసనసభ్యులు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మంగళవారం అధికారులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ, మహాశివరాత్రి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో భైరవకోనకు తరలివచ్చే అవకాశమున్నందున భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు ముందుగానే ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రత్యేకంగా జలపాతం ప్రాంతంలో భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ప్రత్యేక సిబ్బందిని నియమించాలని ఆదేశించారు.అలాగే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని క్యూలైన్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, తాగునీటి వసతి, మరుగుదొడ్లు, విద్యుత్, పారిశుద్ధ్య నిర్వహణ వంటి మౌలిక సదుపాయాలను సమర్థంగా కల్పించాలని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మహా శివరాత్రి వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డిడిఓ శ్రీనివాసరెడ్డి, డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్, మండల పార్టీ అధ్యక్షులు బొబ్బూరి రమేష్, సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి , ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ముప్పాళ్ళ శ్యామ్ సుందర్ రాజు, ఆలయ సిబ్బంది వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీశైలం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే అశోకరెడ్డిని కృష్ణ కిషోర్ రెడ్డిలను ఆహ్వానించిన బోనేని రవణమ్మ





**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 10**

గిద్దలూరు పట్టణం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి , ముత్తుముల కృష్ణకిషోర్ రెడ్డిని శ్రీశైలం దేవస్థానం డైరెక్టర్ బోనేని రవణమ్మ భర్త కొమరోలు మండల పార్టీ అధ్యక్షుడు బోనేని వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల ప్రాముఖ్యతను వివరిస్తూ, కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు ఎమ్మెల్యే ఆహ్వానాన్ని స్వీకరించి, మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో తప్పక పాల్గొని భక్తులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొంటానని తెలిపారు. మహా శివరాత్రి సందర్భంగా శ్రీశైలం దేవస్థానం వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉండనుందని, అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని ఎమ్మెల్యే సూచించారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియచేయాలని ఎమ్మెల్యే బోనేని రవణమ్మ కు తెలిపారు.

# వైచెర్లోపల్లి గ్రామంలోపొలం పిలుస్తుంది కార్యక్రమం




**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఫిబ్రవరి 10**

మండలంలోని ఎగువ చెర్లోపల్లి మరియు చిలకచర్ల గూడెం గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తుంది.కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో సాగులో ఉన్న మొక్కజొన్న పంటలను సందర్శించడం జరిగింది.ప్రస్తుతంవిత్తనం కొరకు సాగు చేసిన మొక్కజొన్న విత్తనాలు ఇచ్చిన కంపెనీ వారి వద్ద నుండి రైతులు తప్పనిసరిగా అగ్రిమెంట్ తీసుకోవాలని తెలిపారు. భూసార పరిరక్షణ పథకం,రైతు విశిష్ట నమోదు సంఖ్య రైతు యాప్ వాటి గురించి రైతులకు అవగాహన కల్పించారు రబీ లో సాగుచేసిన పంటలను 20 తేదీ లోపల ఈ పంట నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు అలాగే రైతు ఈ కేవైసీ కూడా చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వి ఏ ఏ శివ నాయక్, వీఆర్వో చెన్నయ్య గారు మరియు రైతులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ ఆధ్వర్యంలో జెర్సీల అందజేత

### సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో జెర్సీల పంపిణీ

**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఫిబ్రవరి 10**

సర్వ శిక్షఅభియాన్ ఆధ్వర్యంలో అందించిన జెర్సీలు (టీ––షర్ట్స్) దోర్నాల మండల విద్యాశాఖ అధికారులైన శ్రీ బి. మస్తాన్ నాయక్ , కొండలరావు దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్లుగా పనిచేస్తున్న పి. రామా నాయక్ , హెచ్. రామా నాయక్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మొత్తం 100 జెర్సీలను విద్యాశాఖ అధికారుల చేతుల మీదుగా పాఠశాల తరపున స్వీకరించడం జరిగింది. ఈ జెర్సీలు విద్యార్థులకు క్రీడా కార్యక్రమాల్లో ఉపయోగపడేలా అందించబడినవి. ప్రభుత్వము క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వడం, విద్యార్థుల్లో శారీరక దృఢత్వం పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. పాఠశాల తరపున అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంచడంతో పాటు, పాఠశాల స్థాయి క్రీడా కార్యకలాపాలకు మరింత ఉత్సాహాన్ని కలిగిస్తాయి.



## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నెంబరు పొందాలి




**పీసీపల్లి, పెన్ పవర్ ఫిబ్రవరి 10**

ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నెంబర్ పొందాలని మండల వ్యవసాయ శాఖాధికారి రంగా కృష్ణ తెలిపారు. మంగళవారం వెంగళాయపల్లి, పెద ఇర్లపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా రైతులకు ఈ పంట నమోదు మరియు ఓటీపి విధానం గురించి తెలియజేశారు. రైతులు ఓటీపీ ద్వారా తమ సాగు విస్తీర్ణంలో ఈ పంట నమోదులో సవరించుకొనుటకు అవకాశం ఉందన్నారు. రైతులు తమ పంటలను ప తానే పంటను మోదు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించినట్లు తెలిపారు. కంది పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలంటే రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న ఏపీఎఫ్ఆర్ స్కీమ్ ద్వారా ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ క్రాప్ లో నమోదు చేసుకున్న రైతుల ధాన్యం మాత్రమే ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలలో , ధాన్యం కొనుగోలు చేస్తారని అన్నారు.

## తిరుమలనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక హోమాలు



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 10**

మండలంలోని అయ్యలూరివారిపల్లి సమీపంలో తిరుమలకొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథ స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక హోమ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. డాక్టర్ చలమయ్య నాయుడు సూచనల మేరకు ఆలయ అర్చకులు వి. ఉమ మహేశ్వర శర్మ వైదిక పద్ధతుల్లో శ్రీ మహాగణపతి హోమం, శ్రీ నారాయణ హోమాన్ని నిర్వహించారు. హోమ కార్యక్రమం ఉదయం నుంచే ప్రారంభమై మంత్రోచ్ఛారణలు, అగ్నిదేవునికి ఆహుతులతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. గణపతి హోమం ద్వారా విఘ్ననాశనం, నారాయణ హోమం ద్వారా సర్వశుభఫలాలు కలగాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందారు. ఈ కార్యక్రమంలో స్వామివారి సేవకులు పత్తి రామమూర్తి భక్తులు పాల్గొన్నారు.

## బిజెపి ఓబీసీ మోర్చా బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

**బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పెరమన విజయ్ కుమార్ చారి**



**పామూరు,పెన్ పవర్, ఫిబ్రవరి10**

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.యన్ మాధవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రొంగల గోపి శ్రీనివాస్, జిల్లా బిజెపి అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు ఆదేశాల మేరకు జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు దండు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లాలో మండల ఓబీసీ మోర్చా కమిటీల బలోపేతం దిశగా మంగళవారం బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి చెన్నకేశవులు, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పెరమన విజయ్ కుమార్ చారి కనిగిరిలో పర్యటించారు. అనంతరం కనిగిరి పట్టణ బిజెపి అధ్యక్షులు వి. నారాయణరెడ్డిని కలిసి కనిగిరి పట్టణ బిజెపి ఓబీసీ మోర్చా కమిటీ ల గురించి చర్చించినట్లు ఆయన తెలిపారు.

## ప్రకాశం జిల్లా బిజెపి అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పెరమన విజయ్ కుమార్ చారి



**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 10.**

బీజేపీ ని బలోపేతం చేయడమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తూన్న ప్రకాశం జిల్లా బిజెపి అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు కు బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి లిపెరమన విజయ్ కుమార్ చారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ చారి మాట్లాడుతూ రాబోవు రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలనిజగద్గురు శ్రీ మధ్యలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# శైవ క్షేత్రాల వద్ద పటిష్ట ఏర్పాట్లు చేయాలి

## - జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు

**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ ఫిబ్రవరి 10**

జిల్లాలో ప్రముఖ శైవ క్షేత్రాలలో మహా శివరాత్రి సందర్భంగా సామాన్య భక్తులకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ ఎటువంటి అసౌకర్యం లేకుండా చక్కని దైవ దర్శనం కలిగేలా మహా శివారాత్రి ఉత్సవాల ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి ఒంగోలు కలెక్టరేట్లోని విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీ రాజబాబు, రెవెన్యూ, పోలీసు, దేవాదాయ శాఖ అధికారులతో వర్చువల్ గా సమావేశమై ఈ నెల 15న మహా శివారాత్రి సందర్భంగా జిల్లాలో ప్రముఖ శైవ క్షేత్రాలలో చేపట్టవలసిన మహా శివరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రాలలో మహా శివరాత్రి సందర్భంగా వచ్చే సామాన్య భక్తులకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ ఎటువంటి అసౌకర్యం లేకుండా మహా శివారాత్రి ఉత్సవాల ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలన్నారు. బైరవకొన, త్రిపురాంతకం, రామతీర్ధం వంటి ప్రముఖ శైవ క్షేత్రాలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరు అవుతారని, అందుకనుగుణంగా దర్శిన క్యూ లైన్లు, తాగునీటి సరఫరా, ఆహారం, పటిష్ట ఏర్పాట్లు, పార్కింగ్, బందోబస్తు, పారిశుద్ధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. సంబంధిత శాఖల




అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు, సీసీ కెమెరాలను ఈ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయడం, క్యూ లైన్ల క్రమబద్ధీకరణ, భక్తుల సౌకర్యార్థం అవసరమైన పీఏ సిస్టం ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పి కార్యాలయం నుండి జిల్లా ఎస్పి వి . హర్షవర్ధన్ రాజు ఈ వర్చువల్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ, జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రాలలో మహా శివరాత్రి సందర్భంగా వచ్చే భక్తులకు



ఎలాంటి సౌకర్యం కలగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ నుండి జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, దేవాదాయ సహాయ కమీషనర్ పానకాల రావు, డిపిఒ వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు , క్షేత్ర స్థాయి నుండి రెవెన్యూ, పోలీసు, దేవాదాయ శాఖ లకు చెందిన డివిజనల్ అధికారులు పాల్గొన్నారు.

## పార్టీని మరింత బలోపేతం చేయాలి - బత్తుల, కసుకుర్తి, దద్దాల

**-చంద్రబాబు ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెపుతారు -పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం.**

**-కనిగిరి స్థానిక పార్టీ కార్యాలయం నియోజకవర్గ స్థాయి సంస్థాగత కమిటీల నిర్మాణ సమావేశానికి ముఖ్య అతిథిలుగా పాల్గొన్న బత్తుల, కసుకుర్తి**




**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 10**

వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేయాలని కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. కనిగిరి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ స్థాయి సంస్థాగత కమిటీల నిర్మాణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా పార్టీ ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి మరియు నియోజకవర్గ పరిశీలకులు కసుకుర్తి ఆదేన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా బత్తుల బ్రహ్మానందరెడ్డి, కసుకుర్తి ఆదేన్న మాట్లాడుతూ చంద్రబాబు చెప్పిన అబద్దాలు బయటపడటంతో దానిని పక్కదారి పట్టించేందుకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల పై దాడులకు పాల్పడుతున్నారన్నారు. సూపర్ సిక్స్ హామీల పేరిట ప్రజలను వచించాడన్నారు. ఆడబిడ్డ నిధి పేరుతో రాష్ట్రంలోని మహిళలను ద్రోహం చేశారన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అరాచకాలకు ప్రజలే చరమగీతం పాడి బుద్ధిచెపుతారన్నారు. కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ తక్కువ మెజారిటీ తో ఓడిపోయినప్పటికి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి సూచనల మేరకు ఓడిపోయిన మూడవ రోజు నుండే ప్రజల్లో తిరుగుతూ, కష్టాల్లో ఉన్న పార్టీ కార్యకర్తలను నాయకులను పరామర్శిస్తూ ఆర్థిక సహాయాలు అందజేస్తూ అండగా నిలబడుతున్నారని వారు కొనియాడారు. అదేవిధంగా పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని నియోజకవర్గం విజయవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. అలాంటి నాయకుడికి మీరందరూ కలిసికట్టుగా పనిచేసి గెలిపించాలన్నారు. ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు కలిసికట్టుగా కృషిచేయాలన్నారు. వార్డు కమిటీల నియామాకంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దౌర్జన్యాలు, అక్రమ అరెస్టులకు పెద్దపీఠ వేశారన్నారు. మాజీ మంత్రులను, ఎమ్మెల్యేలను, ఎంపీ లను, కార్యకర్తలను, నాయకులను అనేక ఇబ్బందులకు గురి చేశారన్నారు. కార్యకర్తకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని జగనన్న 2.వా లో కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యత అని హామీ ఇచ్చారు. నియోజకవర్గ లో 15 వేలు పైచిలుకు పార్టీ పదవులు వేస్తున్నట్లు వారందరికీ పార్టీ గుర్తింపు కార్డులు అందజేయునున్నట్లు తెలిపారు. అందరం కలిసికట్టుగా పార్టీ ప్రతిష్టను పెంపొందించే దిశగా పని చేయాలని సూచించారు. జగనన్నను తిరిగి మనం ముఖ్యమంత్రి గా చేసుకునేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గఫార్, మడతల కస్తూరి రెడ్డి, ఓకే రెడ్డి, గాయం బలరామిరెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి, యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, రాచపూడి మాణిక్యరావు , పులి శాంతి, తమ్మనేని సుజాత, ఆవుల భాస్కర్ రెడ్డి వైఎస్సి పి నాయకులూ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గిద్దలూరు పట్టణంలోని ప్రముఖ గాయత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అరుదైన శస్త్ర చికిత్స

**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 10**



గిద్దలూరు పట్టణంలో ని గాయత్రి మల్టీస్పెషాలిటీ వైద్య శాలలో ఒక మహిళకు గైనకాల జిస్ట్ గాయత్రి ఆధ్వర్యంలో అరుదైన శస్త్రచికిత్స చేసి కడుపులో కణితి ని తొలగించారు. అత్యాధునిక వైద్య పరికరాలతో గర్భసంచి (హిస్టెరెక్టమీ) ఆపరేషన్‌ను గర్భసంచి నుంచి ఏర్పడిన భారీ గడ్డ పేగుకు ఒక వైపు, మూత్రాశయానికి మరో వైపు బలంగా అతుక్కుని ఉండగా, సుమారు 6 నుంచి 7 కిలోల బరువున్న ఆ కణితిని వైద్యులు ఎంతో నైపుణ్యంతో, సునాయాసంగా తొలగించి గర్భసంచి ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు.

## ముండ్లపాడు సమీపములోని సబ్ స్టేషన్ వద్ద రోడ్డు ప్రమాదం



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 10**

గిద్దలూరు మండలం ముండ్లపాడు విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో రెండు బైకులు ఏదురేదురుగా ఢీకొన్న సంఘటనలో వి ఆర్ ఓ వి వి రమణ కు బలమైన గాయాలు తగిలాయి, మరొకరికి స్వల్ప గాయాలు,తగిలాయి. క్షతగాత్రులను గిద్దలూరు ప్రభుత్వ వైద్యాశాలకు తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న తాసిల్దార్ ఆంజనేయరెడ్డి, విఆరో వై పి రంగయ్య వైద్యాశాలకు చేరుకొని విఆర్ ఓ రమణ ను వైద్యశాలకు వెళ్లి పరామర్శించి ప్రమాదం జరిగిన తిరును అడిగితెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు తెలిపారు.

## ఎమ్మెల్యే ఇంటూరికి కృతజ్ఞతలు తెలిపిన సీఎంఆర్ఎఫ్ బాధితులు

**ఉలవపాడు, పెన్ పవర్, ఫిబ్రవరి 10**

సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య సాయం పొందిన ఉలవపాడు మండలం వీరేపల్లి గ్రామానికి చెందిన బాధితులు స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేల చొరవతో సీఎంవో ఆఫీసు నుండి వేగంగా చెక్కులు మంజూరయ్యాయని, తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని వీరేపల్లి గ్రామానికి చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కు అందుకున్న బాధితులు అన్నారు. స్థానిక గ్రామ పార్టీ నాయకులు ఎల్.నరేష్ వర్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. అనారోగ్యస్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. సీఎంఆర్ఎఫ్ నిరుపేద బాధితులకు ఒక



వరం అని అన్నారు. బాధితుల సహాయ విషయంలో ఆలస్యం కాకుండా సీఎంఆర్ఎఫ్ పై ప్రత్యేక దృష్టి పెట్టి నిరంతరం వారికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని టీడీపీ నాయకులు నరేష్ వర్మ అన్నారు.

## మన ఊరు మన బడిని కాపాడుకుందాం

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 10**

ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తమ పరిధిలోని పిల్లలందరిని ప్రభుత్వ బడిలో చేర్పించాలని,ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని యూ టీ యఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ, వి, వీరారెడ్డి అన్నారు.పట్టణంలో జరిగిన యూ టీ ఫ్ ప్రాంతీయ మండలాల సమావేశంలోమూడు మండలాల అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మన ప్రభుత్వ బడిలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ,విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వ బడులను కాపాడుకుందామన్నారు. 12వ పి ఆర్ సి కమిటీని నియమించాలని,29.1ఐ, ఆర్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని విన్నవించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్,అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.




## రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించాలి

**మండల వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి**



**పొదిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 10**

రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించాలని మండల వ్యవసాయాధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి కోరారు. మంగళవారం నాడు మండలంలోని పాములపాడు, ఈగల పాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని రైతులతో వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి సమావేశం జరిపి, ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలతో పాటు పలు విషయాలను వివరించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రెడ్డి ఆయా పంటలను రక్షించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బందితోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వృధాగా పోతున్న చెరువు నీటిని అరికట్టాలి

**సిపిఐ మండల సహాయ కార్యదర్శి పాలపర్తి మస్తాన్ రావు.**

**పామూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 10**

వృధాగా పోతున్న కొత్త చెరువు నీటిని అరికట్టాలని మంగళవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పాలపర్తి మస్తాన్ రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి సిపిఐ నాయకులతో కలిసి గ్రామ అభివృద్ధి అధికారి అరవింద రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు మేలుకోరే విధంగా వచ్చేది ఎండాకాలం బోర్లలో నీటి శాతం తగ్గుతుందని గతంలో ఇలాగే నీటి శాతం తగ్గితే పంచాయతీ వారే ట్యాంకర్లు పెట్టి నీళ్లను ప్రజలకు అందించారని వారు తెలిపారు. ఇప్పుడు ఇప్పుడైనా ఉన్నతాధికారుల స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వజ్రాల సుబ్బారావు, ఆకుల మోహన్ రావు, సూరిబాబు, పాలపర్తి మస్తాన్ రావు, కిసం సింగ్ , సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com